కర్నూలు | నంద్యాల
వార్త
10 నవంబర్ 2022 గురువారం పేజీలు 4

# తమలపాకు మందం తారురోడ్డు వేసి అభివృద్ధి అని చెప్పుకుంటున్న ఆర్థిక మంత్రి..!

- మీ ఇంటికి వంద మీటర్ల దూరంలో ఎస్సీ,బీసీ కాలనీల్లో రోడ్లు వేయండి
- టీడీపీ జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి

**బేతంచెర్ల, నవంబర్9, ప్రభాతవార్త:** అభివృద్ధి పేరుతో తమలపాకు మందం తారురోడ్డు వేసి అభివృద్ధి అని చెప్పుకుంటున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మీ ఇంటికి వంద మీటర్ల దూరంలో ఉన్న ఎస్సీ,బీసీ కాలనీల్లో తవ్విన రోడ్లను పూర్తి చేయండని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి,డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డిలు అన్నారు.బుధవారం బేతంచెర్ల పట్టణంలోని 15,16,17 వార్డులలో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలిల ఆధ్వర్యంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమానికి వారు హాజరయ్యారు.స్థానిక టీడీపీ కార్యాలయం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణుల మధ్యన ర్యాలీగా 15వ వార్డుకు చేరుకున్నారు.అనంతరం 15వ వార్డులో 9నెలలుగా రోడ్డు నిర్మాణాన్ని అసంపూర్తిగా నిలిపివేసిన దానికి కారణాలను అడిగి



తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ 15వ వార్డులో టీడీపీ కౌన్సిలర్‌ను గెలిపించారనే దురుద్దేశ్యంతో 9నెలలుగా రోడ్లను ఇలానే వదిలేయడం అభివృద్ధా..

# మద్యం కేసుల్లో పట్టుబడిన..
# వాహనాల వేలం

- రూ. 8.49 లక్షలు వేలం పాటల్లో వసూలు
- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, నవంబరు 9, ప్రభాతవార్త:** నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలోని మద్యం కేసుల్లో పట్టుబడిన అన్ని వాహనాల వేలం పాటలను బుధవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ రమణ, నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డిల అధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ఈవేలం పాటల్లో మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేశారు. 86 మంది వేలం పాటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందుకు 31 వాహనాలు వేలం వేయగా రూ,8.49 లక్షలు వసూలు అయ్యాయి. బైకులు 25 వేలం వేయగా రూ.3,96,200లు, 5 ఆటోలు వేలం వేయగా రూ.3.31 లక్షలు, ఒక కారు వేలం వేయగా 1.22 లక్షలు వసూలు అయ్యాయి. వేలం పాటలను అధికారులు పారదర్శకంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, డిఎస్పీతో పాటు టౌన్ సిఐలు, సెబ్ సిఐ వారి సిబ్బంది పాల్గొన్నారు.







# నిఘా నేత్రాలతో..
# అవినీతికి చెక్‌పడేనా..!

- చైర్మన్ వర్సెస్ కమిషనర్ తగువు సమస్య తీరేనా?
- అధికారుల సెల్‌ఫోన్లకు మాత్రమే కనెక్షన్..?
- ప్రజలకు న్యాయం జరిగేనా..?

నంద్యాల జిల్లా కేంద్రమైన తరువాత మున్సిపాలిటి కార్యాలయంలో అవినీతి తారస్థాయికి చేరుకుందన్న అరోపణలు వినిపిస్తున్నాయి. గత 5 నెలల క్రితం రూ.23 వేలు అక్రమంగా వసూలు చేశారని ఒక మేనేజరును, ఒక సి-4 క్లర్కును, ఇద్దరు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేశారు. పట్టణ ప్రణాళిక విభాగంలో రూ.10 లక్షలు అవినీతి జరిగిందని ఓ న్యాయవాది సాక్షాత్తు మున్సిపల్ కమిషనర్‌కే అధారాలతో సహా ఫిర్యాదు చేసినా చలనం లేదు. గత కౌన్సిల్ సమావేశంలో పట్టణాభివృద్ధికి రూ.7 కోట్లతో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని కమిషనర్ కౌన్సిల్‌లో పేర్కొన్నారు. వివరాలు మాత్రం బయటకురాని పరిస్థితి కార్యాలయంలో చోటుచేసుకుంది. గత ఐదునెలలుగా జరుగుతున్న వరుస సంఘటనలు దృష్టితో ఉంచుకొని అధికారులు కార్యాలయంలోని ప్రతివిభాగంలో 25 సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వినికిడి వినిపిస్తోంది.

• వివరాలు 2లో



నంద్యాల, ప్రభాతవార్త :

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ మొండివైఖరి..!

- పర్సెంటేజీలు ఇస్తే మ్యాపింగ్ చేస్తాం..
- ఇంజనీరింగ్ అసిస్టెంట్ కాళ్లకి మొక్కినా కనికరించలేదని..ఆవేదన

**పత్తికొండ, నవంబరు9, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని జగనన్న కాలనీలో ఇళ్లు కట్టుకోవడానికి బెనిఫిషర్లు(లబ్ధిదారులు) వచ్చి మాకు బిల్లుపెట్టండి సార్..అని అడిగినా.. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పర్సెంటేజ్‌లు ఇస్తేనే మ్యాపింగ్ చేస్తామని లేకుంటే నేను చేయనని మొండివైఖరి ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. పట్టణంలో 5వ సచివాలయ పరిధిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ హవా నడుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. జగనన్న కాలనీ లబ్ధిదారులు అన్నింటిలో ఎలిజిబుల్ కావడంతో హౌసింగ్ అధికారులు సచివాలయానికి వెళ్లి మ్యాపింగ్ చేసుకోవచ్చని వరమిచ్చినా ఇంజనీరింగ్ అసిస్టెంట్ అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది. బెనిఫిషర్లు (లబ్ధిదారులు) ఇంజనీరింగ్ అసిస్టెంట్ కాళ్లకు మొక్కినా పనులు చేయక పోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. 5వ సచివాలయ పరిధిలో పర్సెంటేజ్‌లు ఇస్తేనే పనులు జరుగుతున్నాయని బెనిఫిషర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేస్తుంటే దీనిని ఆసరాగా తీసుకుని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉద్యోగులు అక్రమాలకు పాల్పడుతూ జగన్ ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇలాంటి ఉద్యోగులు ఉండడం వల్ల జగనన్న కాలనీలో డెవలప్ కావడం లేదన్నారు. జగనన్న ఇంటిపట్టాలు ఇచ్చి గృహాలు నిర్మింస్తుంటే ఇలాంటి అధికారులు ఉండడం వల్ల జగనన్న కాలనీలు అభివృద్ధి చెందడం లేదన్నారు. బెనిఫిషర్లు స్వయంగా ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి ముందుకొస్తున్నా సచివాలయ ఉద్యోగులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జగనన్న ఆశయాన్ని నీరుగారుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులకు డిడిఓలు ప్రోత్సహించడం వలనే ఇలా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకుని బెనిఫిషర్లకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.



ఇంజనీరింగ్ అసిస్టెంట్

# జగనన్నతోడు - చిరువ్యాపారుల ఉపాధికి ఊతం

- జిల్లాలో 56,596 మందికి రూ.56.59 కోట్లు వడ్డీలేని రుణాలు
- వీధి వ్యాపారులకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం : జిల్లా కలెక్టరు





**నంద్యాల, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని,ఇచ్చిన మాటకు కట్టుబడి పిల్లల చదువుల దగ్గర నుంచి వృద్ధుల వరకు ఆర్థికంగా అండగా ఉండేందుకు పలు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కూడ ఆర్థికసాయాన్ని అందించేందుకు జిల్లాలోని చిరువ్యాపారుల ఉపాధికి రూ.56.59 కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న తోడు పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదలైన చిరువ్యాపారులు, హస్తకళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున వడ్డీలేని రుణాలు అందించి వారికి ఉపాధికి ఊతమిస్తు మార్గాలు చూపించిందన్నారు. ఇందుకు సంబంధించి రూ.92.59 లక్షలను వడ్డీ రీయింబర్స్‌మెంటు కూడ లబ్బిదారుల బ్యాంకుల ఖాతాలో జమచేసిందని తెలిపారు. చిరువ్యాపారులు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల చుట్టు తిరగకుండా దుస్థితి లేకుండా ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఐదు అడుగుల పొడువు, ఐదు అడుగుల వెడెల్పు స్థలంలో శాశ్విత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్నవారు ఫుట్‌పాత్‌లపై తోపుడు బండ్లపై వస్తువులు, కురగాయాలు, పండ్లు అమ్ముకునేవారు, రోడ్డపక్క చికెన్ సెంటర్లు నిర్వహించేవారు ఈ పథకం ద్వారా విముక్తి లభించిందన్నారు. పట్టణంలోని సంధ్య మాట్లాడుతూ గతంలో వడ్డీల కింద నాశమయ్యామని ఈ పథకం ద్వారా మేము ఎంతో అభివృద్ధి చెందామని జగనన్న తోడు పథకం మా జీవితాల్లో వెలుగు నిచ్చిందన్నారు. వడ్డీవ్యాపారుల చర నుంచి ఈపథకంద్వారా మాకు విముక్తి లభించిందని ప్రాతకోట గ్రామానికి చెందిన చెన్నక్క పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డితో పాటు మండలాల నుంచి వచ్చిన మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే.. మన ప్రభుత్వ కార్యక్రమం

: పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**పత్తికొండ, నవంబర్9, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టిందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.బుధవారం మండల పరిధిలోని జూటూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి గడపకు వెళ్లి ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అర్హులై ఉండి పథకాలు రానివారు ఎవరైనా ఉంటే సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె లబ్ధిదారులకు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించేందుకే ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ,వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చిందని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.కరోనా సమయంలో లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,వైస్ ఎంపిపి రంగమ్మ,గ్రామ వైసీపీ నాయకుడు జయచంద్రారెడ్డి,శ్రీరంగడు,ఎంపిడివో పార్థసారథి,ఈవోఆర్డీ శ్రీకాంత్ చౌదరి,పంచాయతీ కార్యదర్శి గోకారి,పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు,కారం నాగరాజు,సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.





# ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

: పోలింగ్ స్టేషన్లు, తహశీల్దార్, ఈఆర్వో కార్యాలయాల్లో జాబితా
: వచ్చే ఏడాది జనవరి 5న ఓటర్ల జాబితా తుది ప్రచురణ
: 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లు గా నమోదు కావాలి
: జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు





**కర్నూలు, నవంబర్ 9 ప్రభాతవార్త :** స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023 కి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు విడుదల చేశారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ ఈ అంశంపై మాట్లాడారు. జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023 కి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం పోలింగ్ స్టేషన్లు 2184 కాగా, 1912049 ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో 951599 పురుషులు, 960158 ఓటర్లు మహిళలు, ఇతరులు 292 మంది ఉన్నారన్నారు. నియోజకవర్గాల వారీగా చూస్తే కర్నూలు 256472, పాణ్యం 299662, పత్తికొండ 215095, కోడుమూరు 223764, ఎమ్మిగనూరు 231559, మంత్రాలయం 195385, ఆదోని 245350, ఆలూరు 244762 ఓటర్లు నమోదు అయ్యారన్నారు.కాగా సర్వీస్ ఓటర్లు మొత్తం 1605 మంది ఉండగా ఇందులో పురుషులు 1578 మంది,మహిళలు 27మంది ఉన్నారన్నారు..అన్ని పోలింగ్ స్టేషన్లు, తహశీల్దార్, ఈఆర్వో కార్యాలయాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు..ఈరోజు నుండి అనగా నవంబర్ 9 వ తేదీ నుండి డిసెంబర్ 8వతేదీ వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను ఫైల్ చేసుకోవచ్చన్నారు.. ఫామ్ 6 లో కొత్త ఓటర్లు, ఫామ్ 7 లో తొలగింపు, ఫామ్ 8 లో చిరునామా మార్పు,ఇతర కరెక్షన్లు చేసుకోవాలని, అర్హులైన వారు ముఖ్యంగా 18-19 వయసులో ఉన్న యువత కొత్త ఓటర్లుగా నమోదు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈనెల 19, 20 తేదీల్లో నూ, డిసెంబర్ 3,4 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలుగా నిర్వహిస్తున్నామని, ఈ తేదీల్లో పోలింగ్ బూత్ లో బూత్ లెవెల్ అధికారులు ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8 అర్జీలను స్వీకరిస్తారన్నారు.. డిసెంబర్ 26 వ తేదీ లోపు క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందని,వచ్చే ఏడాది జనవరి 5 వ తేదీన ఓటర్ల జాబితా తుది ప్రచురణ జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఎండియు ఆపరేటర్లు నిలువుదోపిడి

- దాడులు నిర్వహించడంలో సిఎస్‌డిటి విఫలం..?
- తెల్లబియ్యం నల్ల బజారుకు..

**ఆదోని రూరల్,నవంబరు 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజలకు రాయితీ కింద అందచేస్తున్న బియ్యాన్ని సక్రమంగా అందించకుండా తూకాల్లో గోల్‌మాల్ చేస్తూ పేదప్రజలకు నామమాత్రంగా బియ్యాన్ని వేస్తూ తూకాల్లో మిగిలిన రేషన్ బియ్యాన్ని నల్లబజారుకు తరలిస్తున్నట్లు ఆరోపణ. వివరాల్లోకి వెళితే ఆదోని మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో బుధవారం పంపిణీ చేసిన రాయితీ బియ్యం పేదప్రజలకు సక్రమంగా అందించకుండా తూకాల సమయంలో తునికీల కాటాపై గోన సంచులు,డబ్బాలు ఉంచి రేషన్ బియ్యాన్ని ప్రజలకు అందచేస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. అలాగే పంపిణీ చేసే రేషన్ బియ్యంలో తూనికల కాటా కూడా సరిగా లేదని గత కొన్ని నెలలుగా గ్రామస్తులు విన్నవిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఎండియు ఆపరేట్లపై రెవెన్యూ,సిఎస్‌డిటి దాడులు నిర్వహించడంలో విఫలం చెందారా..లేక మామూళ్ల మత్తులో ఉన్నారా..?అనే పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏదేమైనా గ్రామంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కూడా అటువైపు చూడకపోవడం గమనార్హం. ఇదే విషయమై సిఎస్‌డిటి వలిని వివరణ కోరగా ఎండిఓ ఆపరేటర్లు బియ్యం తూకాలను సరిగా వేయటం లేదని గ్రామస్తులు మా దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై దర్యాప్తు చేస్తామని మళ్లీ ఇలాగే జరిగితే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.





# జోరుగా.. జీరో వ్యాపారం.!

- చాపకింద నీరులా విస్తరిస్తున్న అక్రమ వ్యాపారం
- తెల్లకాగితంపైనే బిల్లులు
- జీఎస్టీ ఎగ్గొట్టేందుకు..అడ్డదారులెన్నో
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- నిద్రావస్థలో అధికారులు

2లో

**ఎమ్మిగనూరు రూరల్ ,నవంబర్ 09 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో జీరో వ్యాపారం జోరుగా సాగుతోంది. అధికారుల అలసత్వం కారణంగా చాపకింద నీరులా రోజు రోజుకు అక్రమ వ్యాపారం విస్తరిస్తోంది. జీఎస్టీ ఏర్పాటు తరువాత కమర్షియల్ ట్యాక్స్ అదికారులకు పనిలేకుండా పోయింది. ఎమ్మిగనూరులో వ్యాపారాలు ఎలా సాగుతున్నాయి, నిబంధనలు అమలవుతున్నాయా..? ప్రభుత్వానికి సక్రమంగా టాక్స్ చెల్లింపులు జరుగుతున్నాయా..లేదా..? అనే విషయమై దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అలసత్వాన్ని ఆసరాగా తీసుకున్న కొందరు వ్యాపారులు జీరో దందాకు తెరలేపారు. కోట్ల రూపాయల్లో అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అయితే అధికారుల ప్రోత్సాహంతోనే ఎమ్మిగనూరులో జీరో దందా యథేచ్ఛగా సాగుతోందనే ప్రచారం జరుగుతోంది. వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు ఇవ్వాలి. కానీ పట్టణంలో పలు షాపుల్లో వినియోగదారులకు ఎలాంటి బిల్లులు ఇవ్వకుండానే లక్షల్లో వ్యాపారం సాగిస్తున్నారు. ఒక వైపు సకాలంలో పన్నులు చెల్లించండి..దేశాభివృద్దిలో పాలు పంచుకోండి అంటూ వాణిజ్య పన్నులశాఖ చేస్తున్న ప్రచారం ప్రకటనలకే పరిమితం అవుతోంది. వినియోగ దారుడికి నామమాత్రంగా ఇస్తున్న బిల్లులపై దుకాణం పేరు, రిజిస్టర్ నంబర్లు ఉండవు. ఫలితంగా ఎమ్మిగనూరు పట్టణంలో జీరో వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయులుగా కొనసాగుతోంది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఎమ్మిగనూరు మండలంలో అన్ని రకాల సముదాయాల్లో బిల్లులు ఇవ్వకుండానే వ్యాపారులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. కొంతమంది దుకాణ దారులు వినియోగ దారుడు అడిగితే కానీ బిల్లులు ఇవ్వడం లేదని వినియోగాదారులు తెలుపుతున్నారు. సంబంధిత శాఖాధికారులకు ఈ విషయం తెలిసినా పెద్దగా పట్టించుకొవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయం పెరిగేలా చూడాల్సిన అధికారులు నిద్రావస్థలో వాణిజ్య పన్నుల శాఖాధికారులు జోగుతుండటంతో జీరో వ్యాపారం జోరుగా సాగుతోందని వినియోగ దారులు చర్చించుకుంటున్నారు.

**- హోల్‌సేల్ వ్యాపారం..!**

ఎమ్మిగనూరు పట్టణంలో బంగారం, చీరలు, ఎలక్ట్రికల్ వ్యాపారం అధికంగా జరుగుతుంది. వందల సంఖ్యలో దుకాణాలు ఉండగా, నిత్యం లక్షల్లో వ్యాపారం జరుగుతుంది. దుకాణాల వద్ద సందడి జాతరను తలపించేలా ఉంటుంది. ఎమ్మిగనూరులో హోల్ సేల్, రిటైల్ దుకాణాలు నిర్వహించే వారు ఇక్కడి నుంచి సరుకులను దిగుమతి చేసుకుంటారు. బియ్యం, నూనే, చిరుధాన్యాల హోల్‌సెల్ వ్యాపారం కూడ జరుగుతుంది. వీటికి సంబంధించి బిల్లులుమాత్రమే దుకాణాల్లో ఇస్తుండగా, సరుకులు మాత్రం గోదాంల నుంచే సరఫరా చేస్తారు. ఇలా బిల్లులు ఇవ్వకపోవడం వల్ల నకిలీ వస్తువులు అంటగడితే వినియోగదారులు దుకాణాల నిర్వాహకులను అడిగే అవకాశం ఉండదు. ఎమ్మిగనూరు పట్టణంలో పట్టపగలే మహా మోసం జరుగుతోంది. బ్రాండ్ల పేరుతో..లేబుల్స్ మాటున నకిలీ ఎలక్ట్రానిక్స్ దందా సాగుతోంది. గ్యారెంటీకి ఇక్కడ కొలమానాలు ఉండవు. కొన్న వస్తువుకు బిల్లు అసలే ఉండదు..! బిల్లు ఇచ్చినా తెల్లకాగితాలపైనే.ఎలక్ట్రికల్ ఉపకరణాల వ్యాపారం పేరుతో బస్టాండ్, సోమప్ప సర్కిల్, శకుంతల సర్కిల్, వైఎస్‌ఆర్ సర్కిల్, ట్యాంక్ బండ్ రోడ్డు, శివ సర్కిల్ నందు గల దుకాణాల్లో జరుగుతున్న దందా ఇది. విక్రయించిన వారు కాసులు కూడబెట్టుకుంటారు. కొనుగోలు చేసిన పాపానికి నష్టాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఏళ్ల తరబడి ఎవరూ ప్రశ్నించని చీకటి వ్యాపారం ఎమ్మిగనూరు పట్టణంలో సాగుతోంది. వాణిజ్య ఆదాయపు పన్నుల శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడరంతే.! అని వినియోగ దారులు ఆరోపిస్తున్నారు.

**- తెల్లకాగితంపైనే బిల్లులు..?**

జీఎస్టి చట్టం అమలులో ఉన్నా తెల్లకాగితంపై బిల్లులు వేస్తూ వ్యాపారస్థుల జీరో వ్యాపారం మాత్రం ఆగడం లేదు. అమ్మకాల విలువలో కొంత శాతం మాత్రమే..

# నిఘానేత్రాలతో అవినీతికి చెక్‌పడేనా..?

మున్సిపాలిటిలో ఎన్నడులేనివిధంగా ప్రతిశాఖ లంచాలమయంగా మారిపోవడంతో పత్రికలు, చానల్స్, సోషల్‌మీడియాలో రోజుకోక వార్త హాట్ టాపిక్‌గా మారిపోయింది. గత కొద్దిరోజుల క్రితం సాక్షాత్తు మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాతో కమిషనర్ ఘర్షణపడిన విషయం తెలిసిందే. మైనార్టీ సంఘాలు ఒకరోజు, రెండురోజులు హడావిడి చేసి ఒక్కసారిగా నిశబ్దంగా ఉండడం వెనుక కొందరు బడాబాబుల సమక్షంలో సారీచెప్పినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు వాస్తవమో వారిద్దరికే తెలియాలి. ఇప్పటికి చైర్మన్‌కు, అధికారికి మధ్య పచ్చగడ్డివేస్తే మండుతున్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో అసలు మున్సిపాలిటిలో జరిగే సంఘటనకు అధికారులే మీడియాకు ఉప్పందిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంతో ఈసిసి కెమెరాల ఏరా ్పటుకు రంగం సిద్దమయింది. రూ.1.50 లక్షలతో కార్యాలయంలో 25 సిసి కెమెరాలకు ప్రభుత్వ సొమ్ము ఖర్చుచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మీడియా ప్రతినిధులు ఏవరెవరితో మాట్లాడుతున్నారన ్న విషయాలు తెలుసుకునేందుకు ప్రతి సెక్షన్‌లో సిసి కెమెరాల ఏర్పాటుకు హడావిడి చేయడం విశేషం. మున్సిపాలిటి పరిధిలో 42 వార్డుల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు విధులకు హాజరుకాక పోయినా జీతాలు ఇస్తున్నారన్న ఆరోపణలు గతంలో రావడంతో వారిని సస్పెండ్ చేశారు. ప్రస్తుతం సచివాలయల్లో సిబ్బంది ఏవరు విధులు నిర్వహిస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది. జీతాలు మాత్రం అందరికి అందుతున్నాయన్న ఆరోపణలు న్నాయి. సమన్యాయంలో అధికారులు వాటాలు పంచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రికలైన సచివాలయ వ్యవస్థకు సచివాలయ సిబ్బంది తూట్లు పొడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. మున్సిపాలిటిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేవిధంగా సచివాలయల్లో కూడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు అడ్రాయిడ్ ఫోన్‌లో ముఖ అధారిత హాజరు, బయోమెట్రిక్ హాజరు ఏర్పాటు చేసే ్త ఫలితం ఉండవచ్చని పట ్టణంలోని మేధావులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై వివరణ కోసం మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికి లిఫ్ట్ చేయకపోవడం విశేషం.

## జోరుగా.. జీరో వ్యాపారం.!

**(మొదటి పేజీ తరువాయి)** వాణిజ్య పన్నుల శాఖ రికార్డులో కనిపిస్తున్నట్లు సమాచారం. ఎంత పెద్ద మొత్తంలో బిల్లు అయినా తెల్లకాగితంపై రాసి ఇస్తున్నారు. దీనిపై తీసుకున్న వస్తువుల పేర్లు, దుకాణం పేరు, రిజిస్టర్ నెంబర్ కనిపించవు. వినియోగదారులకు బిల్లు ఇస్తే ట్యాక్స్‌తో వస్తువుల ధర పెరుగుతుందని వ్యాపారులు ఇలా ఆడ్డదారులను వెతుకుంటున్నట్లు సమాచారం. దీంతో వినియోగ దారులు సైతం ఎక్కువ మొత్తం చెల్లించలేక బిల్లులు ఇవ్వకున్నా నిమ్మకుండిపోతున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినా చర్యలు తీసుకొవడంలో పూర్తిగా విఫలమైయ్యారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయం కు దుకాణ దారులు భారీగా గండి కొడుతున్నా ..వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మాత్రం తమ కుర్చీలకే పరిమితంమైయ్యారే తప్ప తెల్లకాగితంపై బిల్లులు వేసే దుకాణాలపై తనిఖీలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దుకాణ యాజమాన్యంపై చర్యలు తీసుకొవడం లేదని వినియోగ దారులు చర్చించుకుంటున్నారు.

**జోరుగా..జీరో వ్యాపారం.! :** ఎమ్మిగనూరు పట్టణంలో వేల సంఖ్యలో ఉన్న దుకాణాల్లో రోజూ లక్షల్లో వ్యాపారం జరుగుతుంది. బంగారు దుకాణాలు, కిరాణం దుకాణాలు, సూపర్ మార్కెట్‌లు, స్టీల్ వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, ఫర్నీచర్, ఎరువుల దుకాణాలు, బట్టల దుకాణాలతో పాటు అనేక వ్యాపారాలకు ఎమ్మిగనూరు పట్టణం ప్రసిద్ది. ఎమ్మిగనూరు నుండి ఇతర గ్రామాలకు, మండలాలకు కూడ సరఫరా అవుతుంటాయి. ఎమ్మిగనూరు మండలంలోని వ్యాపార సంస్థల యాజమాన్యం ఇతర రాష్ట్రాలను నుండి బిల్లులు లేకుండా లక్షలు విలువ చేసే వస్తువులు, సరుకులను తీసుకువచ్చి వినియోగ దారులకు విక్రయిస్తున్నారనే సమాచారం ఉంది. దుకాణాలు చేసేందుకు చిన్నగా కనిపిస్తాయి ..కానీ విటికి సంబంధిం చిన గోడౌన్లు ప్రత్యేంగా ఉంటాయి. కేవలం బిల్లులు మాత్రమే దుకాణాల్లో ఇస్తారు..సరుకులు మాత్రం గోడౌన్ల నుంచే సరఫరా చేస్తున్నట్లు సమాచారం.ఇలా నిత్యం పెద్ద మొత్తంలో వ్యాపారం జరుగుతున్నా.. కొంత మంది అధికారుల లెక్కల్లో కనిపించేది మాత్రం స్వల్పమే అంటున్నారు వినియోగదారులు. ఇప్పటికైనా వాణిజ్య పన్నుల శాఖాధికారులు తెల్లకాగితాలపై బిల్లులు వేసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న వ్యాపారస్థులపై చర్యలు తీసుకొవాలని వినియోగ దారులు కోరుతున్నారు.

## తమలపాకు మందం తారురోడ్డు వేసి అభివృద్ధి అని చెప్పకుంటున్న ఆర్థిక మంత్రి..!

**(మొదటి పేజీ తరువాయి)** అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ఓటువేసుకునే హక్కు ప్రజలకు ఉంటుందని ఇలాంటి కక్షసాధింపు చర్యలు తగవని వారు హితవు పలికారు.30రోజుల్లోగా రోడ్డును పూర్తి చేయకపోతే టీడీపీ నాయకులం,కార్యకర్తలం పూర్తిచేసి రాష్ట్ర వ్యాప్తంగా మానం తీస్తామని వారు హెచ్చరించారు.కందువా కప్పుకునేం దుకు టీడీపీ కార్యకర్తలను కేసు రూపంలో బెదిరిస్తే బెదిరేవారులేరని వారు హెచ్చరించారు.పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగం కల్పించాలంటే పార్టీ కండువా కప్పుకోవాలని హుకుం జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు.ఫ్యాక్టరీ యజమాన్యమా రాబోయే ఎలక్షన్లలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం మీ పందను ఇలానే సాగిస్తే అప్పుడు వడ్డీతో సహ చెల్లించాల్సి ఉంటుం దని హెచ్చరించారు.బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మండలంలో నలుగురు చొప్పున బినామీలను పెట్టుకుని కార్యకర్తలను వేధిస్తే సంవత్సరం తరువాత ప్రతిదానికి లెక్కచెప్పాల్సి ఉంటు ందని హెచ్చరించారు.ల్యాండ్ మాఫియా, గ్రావెల్ మాఫియా,ఇతర మాఫియాల ద్వారా సంపాదిస్తూ టీడీపీ కార్యకర్తల పై కేసులు బనాయించడం ఏమిటని వారు ప్రశ్నించారు.బేతంచెర్ల మండలంలో ఉన్న ఇద్దరు టీడీపీ సర్పంచ్‌లను కండువా కప్పుకోమని కేసుల రూపంలో వేధిస్తున్న మీకు తగునా అని వారు ప్రశ్నించారు.ఇలానే మీ పందాను కొనసాగిస్తే భారీ ముల్యాన్ని అప్పజెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని గుర్తుంచుకోవడం మంచిదని వారు హెచ్చరించారు.అనంతరం ఆయా వార్డులలో బాదుడే బాదుడు గురించి వివరించారు.ముందుగా మాజీ ఎంపిటిసి బాంబే జాకీర్‌ను నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి,ధర్మారం సుబ్బారెడ్డి వైసీపీ నుండి టీడీపీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఆయా కార్యక్రమాలలో టీడీపీ నాయకులు తిరుమలేష్ చౌదరి,ఉన్నం చంద్రశేఖర్,సుధాకర్,మేకల నాగరాజు,కౌన్సిలర్లు రామగోపాల్,రామాంజనేయులు,రామ్మూర్తి,మధు,దోన్,ప్యాపిలి మండలాల టీడీపీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విస్తృత ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ అభ్యర్థి

**బనగానపల్లెరూరల్,నవంబర్9,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి వంకిరి రామచంద్రుడు బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. బనగానపల్లె పట్టణంలో ఉన్న కేజీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులను,ఎస్వీ డిగ్రీ కళాశాల అధా ్యపకులను,ఎస్ఎస్ఎస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్,అధ్యాపకులను,రవికిరణ్ స్కూల్ కరస్పాండెంట్ హరికృష్ణారెడ్డి,అధ్యాపకులను,బనగానపల్లె కస్తూర్బా స్కూల్ మహిళా అధ్యాపకులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేయాలని వంకిరి రామచంద్రుడు కోరారు.ఈ సందర్భంగా రామచంద్రుడు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థి,యువజన ప్రజా సమస్యల పై గత 15సంవత్సరాల నుండి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న నా పై నమ్మకం ఉంచి మొదటి ప్రాధాన్యత ఓటునువేసి,వేయించి ప్రశ్నించే గొంతును మండలికి పంపాలని ఆయన పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె డివిజన్ అధ్యక్షులు అశ్విత్తు రామకృష్ణుడు,రాయలసీమ విద్యార్థి యువజన సంఘం కో కన్వీనర్ బాబు రమేష్,మోహన్,కిరణ్,పలుకూరు సుబ్రహ్మణ్యం, మంగంపేట మద్దిలేటి,నాగరాజు,రాజు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుపై విచారణ.. పరిష్కారం : డీపీఓ

**వెలుగోడు,నవంబరు9,ప్రభాతవార్త :** వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీలో పని చేస్తున్న ఇద్దరు కార్మికులు స్పందనలో చేసిన ఫిర్యాదుపై బుధవారం వెలుగోడు గ్రామపంచాయితీ కార్యాలయంలో విచారణ చేసి పరిష్కరించినట్లు డీపీఓ శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పంచాయితీ కార్మికులైన పుల్లయ్య, చెన్నయ్యలు స్పందనలో జీతం పెంచమని మరొకరు పనులలో తీసుకోవడం లేదని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయితీ కార్మికుడైన పుల్లయ్య గరిష్ఠ వయస్సు పూర్తి అయిందని కాని అయన చేసిన సేవలకు, మానవత్వం వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్ వాటర్ ట్యాంక్ ఇతర విధులో నియమించి నెలకు రూ.7,050 జీతం ఇస్తున్నారన్నారు. అది సరిపడడంలేదని రూ500 పెంచి ఇవ్వమని సర్పంచ్‌కు, గ్రామకార్యదర్శి హరిలీలకు సూచించడం జరిగిందన్నారు. అలాగే చెన్నయ్య సుమారు 9నెలల కాలంలో కేవలం 18 దినాలు మాత్రమే విధులు హాజరుకావడం జరిగింద న్నారు. ఈయనకు విధుల్లో తీసుకోవాల వద్ద విషయంపై సర్పంచ్ గ్రామసభ ఏర్పాటు చేసుకోని తీర్మాణం కోవాలని సూచించడం జరిగిందన్నారు. అనంతరం కార్మికులు తమ జీతాలు పెంచమని ప్రతిపాధనలు పంపినీ పెంచడలేదని అవేధన వ్యక్తం చేశారు. దీని మీద స్పందించిన డీపీఓ మాట్లాడుతూ అది కొత్త ప్రతిపాదన అనుకోవడం జరిగిందని సర్పంచ్ చెప్పడంతో రివైజుడు ప్రతిపాధన కావడంతో దానిని పరిశీలించి కార్మికులకు న్యాయం చేస్తామన్నారు. ఈఓఆర్డీఓ వెంకటరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటుహక్కును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మిగనూరు రూరుల్ నవంబర్. 09 ప్రభాతవార్త:** ప్రజా స్వామంలో పరిరక్షణ కోరకు యువకులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలిని తహశీల్దర్ అన్నారు. ఈసందర్బంగా స్థానిక రావుస్,వైష్ణవి కళాశాలలో విద్యార్థులకు ఎస్‌విసిసిపి ఆద్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రామని ఏర్పటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యతిదిగా తహశీల్దర్ జయన్న పాల్గోన్నారు. ఈసందర్బంగా విద్యార్థులను ఉదేశించి మాట్లాడుతూ జనవరి 1,2023నాటికి యువతి,యువకులు ఓటుహక్కును నమోదుచేసుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్ యువతి,యువకులు మీదా ఆదారపడి ఉందని కావున్న ప్రతిఒక్కరు దేశ భక్తిపై శ్రద్ద వహించాలని ప్రజాస్వామ్యంలో భారతదేశంలో ఓటుహక్కు ఒక అయుదంలాటిదని గుర్తుచేశారు. కావున్న ప్రతిఒక్కరు దృష్టిలో పెట్టుకోని ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్ఐ జరమియా,విఆర్ఓ షేక్షవలి, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## మాలాదరణ వ్యక్తులు సాక్షాత్తు అయ్యప్పస్వాములే

–బిసి ఇందిరమ్మ



**కోవెలకుంట్ల,నవంబరు 9,ప్రభాతవార్త :** అయ్యప్ప మాలాదరణ చేసిన వ్యక్తులు సాక్షత్తు అ అయ్యప్పస్వాములేనని మాజీ యంయల్ఎ సతీమణి బిసి ఇందిరమ్మ అన్నారు. అయ్యప్ప మాలాదరణ చేసిన స్వాములకు గడ్డం కుటుంబ సభ్యులు మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి స్వామి పిలుపు మేరకు బుదవారము స్థానిక అయ్యప్ప దేవాలయంలో స్వాములతో కలిసి పూజలో కలిసి పాల్గొని వారికి మారతి అందించారు.మాలాదరణ చేసిన గడ్డంనాగేశ్వరరెడ్డి స్వాములకు తన సొంత నిదులతో ఏకంగా మూడు రోజుల పాటు బిక్ష ఏర్పాటు చేశారు.ఇందులో సోమవారము, బుదవారముతోపాటు గురువారముకూడా స్థానిక షర్డిసాయిబాబా అలయంలో కూడా బిక్ష ఏర్పాటు చేశారు.దీనితో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి స్వామి అహ్వానము మేరకు బుదవారము మాజీ యంయల్ఎ సతీమణి బిసి ఇందిరమ్మ కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న అయ్యప్పస్వామి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరము మాలదారణ చేసిన స్వాములకు హారతీ అందించారు. అనంతము గడ్డం కుటుంబ సభ్యులు గురుస్వామి మురళీకృష్ణ నేతృత్వంలో ఇందిరమ్మను ఘనంగా సన్మానించారు. ఈసందర్బముగా అమె మాట్లాడుతూ అయ్యప్ప మాల వేసిన వ్యక్తులు సాక్షత్తు అ అయ్యప్పకు ప్రతిరూపమని చెప్పారు. అలాంటి వ్యక్తులకు బిక్షఏర్పాటు చేయడము ఎంతో పుణ్యమని చెప్పారు. ఈకార్యక్రమంలో అయ్యప్పస్వాములతో పాటు గడ్డం రామకృష్ణారెడ్డిఅయన సతీమణి, గడ్డం.అమరనాదరెడ్డి,గడ్డంనాగేశ్వరరెడ్డి అయన సతీమని అన్నదాత ట్రేడర్సు మురళీ కృష్ణ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.,

## వడ్డెరలకు ఎస్టీ హక్కు కల్పించాలి

– రిలేనిరాహారదీక్షల్లో నాయకులు

**నంద్యాల విద్య, నవంబరు 9, ప్రభాతవార్తః** రాష్ట్రంలోను, జిల్లాలోను వడ్డెర కులస్థులు గత ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ పార్టీకి గంపగుత్తగా ఓట్లు వేసి అధికారంలోకి తెచ్చేందుకు కీలకపాత్ర పోషించామని మా వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని బహుజన సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు మంజుల సుబ్బరాయుడు, వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు చల్లా వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ అఫీసు ఎదురుగా రిలేనిరాహాదీక్షను చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర కులం ఎస్టీ హక్కు కోల్పోయినందుకు విద్యావిధానానికి, ఉద్యోగానికి, రాజకీయానికి, అర్థికరంగానికి వెనుకబడ్డామని పేర్కొన్నారు. బిసి ఎలో మా కులం ఉండడం వల్ల అట్టడుగుస్థాయికి పడిపోయామని మమ్ములను పట్టించుకునే నాధుడే కరువయ్యారని పేర్కొన్నారు. రాజకీయ పాలకులు ఎన్నికల మ్యానిఫెస్టోలో వడ్డెర కులం ఎస్టీ జాబితాలో చేరుసా ్తమని చెబుతున్నారే గానీ అచరణకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. తక్షణం మా స్థితిగతులను అధ్యాయనం చేసి కమిషన్ వేసి మా ఎస్టీహక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరాహారదీక్ష చేసు ్తన్న వారికి ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, న్యాయవాది డా.బాలస్వామి, జాతీయ హ్యూమన్‌రైట్స్ అర్గనైజేషన్ సెక్రటరీ వడ్డె గోపాల్‌లు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాటంరెడ్డి తులసిశ్వర్‌రెడ్డి ఇరుదిండ్ల సుబ్బరాయుడు, మదు, రమణ, శివనాగరాజు, గోపాల్, వెంకటరమణ, పల్లపు శ్రీనివాసులు, పిట్ల సుధాకర్, దండగల చిన్నపుల్లయ్య తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

## కుష్టువ్యాధుల గుర్తింపుకై ప్రత్యేక కార్యచరణ

– ఈనెల 15 నుంచి డిసె ంబరు 5 వరకు ఇంటింటా సర్వే

– జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి

**నంద్యాల హాస్పటల్, నవంబరు 9, ప్రభాతవార్తః** జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్థుల గుర్తింపుకై ప్రభుత్వం ప్రతే ్యక కార్యచరణ ప్రణాళికను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశాల మేరకు ప్రతిగ్రామంలోని వ్యాధిగ్రస్థుల గుర్తింపుకై ఈనెల 15 నుంచి డిసెంబరు 5వ తేది వరకు డిటెక్షన్ క్యాంపైనింగ్ ఏర్పాటుచేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. శిశుసంక్షేమ, విద్య, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయితీరాజ్, ఎస్సీ, ఎస్టీ, బిసి వెలే ్పర్ అధికారులు, జిల్లా సమాచార అధికారులతో ఒక కమిటీని ఏర్పాట చేయడం జరిగిందన్నారు. ఈకమిటీ యొక్క సూచనలు, సలహాలతో అన్నిగ్రామ, పట్టణాల్లో అశవర్కర్లు, వాలంటీర్లతో ప్రతిఇంటిలో అనుమానిత స్పర్శలేని మచ్చల వివరాలను సంబంధిత పిహెచ్‌సి వద్దకుపంపి నిర్ధారణ చేయాలన్నారు. ఈ వ్యాధి కలిగిన వారు ఇతరులకు కలుగకుండా అంగవైకల్యం రాకుండా అరికట్టేందుకు ప్రతే ్యక సదుపాయాలున్నా యన్నారు. ఈసందర్భంగా సమన్వయ కమిటిలో వ్యాధి నిర్మూలన అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో జిల్లా కుష్టువ్యాధి నిర్మూలన అధికారి డా.బాలాజి, డిఐఓ ప్రభావతి, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, వైద్యులు డిసిహెచ్ డా.జప్రుల్లా, డా.మల్లిఖార్జునరెడ్డి, జయరాం, డిప్యూటి డిఇఓ మహమ్మద్ బేగ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శోభారాణి, విజయ్‌కుమార్, గంగాధర్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరుడు

– ఎన్‌సిడి జిల్లా ప్రొగ్రామ్ అఫీసరు ప్రవీణ్‌కుమార్

**బండిఆత్మకూరు, నవంబరు 9, ప్రభాతవార్తః** రాష్ట్రీయ బాలస్వేచా కార్య క్రమంలో భాగంగా బండిఆత్మ కూరు మండలం అయ్యావారి కోడూరు గ్రామంలో మండల ప్రాధమిక పాఠశాల (స్పెషల్) నంద్యాల జిల్లా ఎన్‌సిడి, సిడి–ఆర్‌బిఎస్‌కె జిల్లా ప్రొగ్రామ్ అఫీరు వై ప్రవీణ్‌కుమార్ సందర్శించి పాఠశాలలో చదువుతున్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర ్బంగా ఆయనమాటా ్లడుతూ పిల్లల్లో రక్తపోటు, అంగవైకల్యం, పుట్టుకతో ఇతర వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులను గుర ్తించి ప్రభుత్వం ద్వారా సరైన చికిత్సలు అందించడం కోసం జిల్లాని అన్ని పాఠశాలలను సందరి ్శంచడం జరుగుతుందనా ్నరు. ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని వైద్య అదికారుల దృష్టికి తేవాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతిఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలనా ్నరు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌రెడ్డి, రసూల్‌ఖాన్, ఎఎన్ఎంలు, అశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్యులు కాదు కట్టు బానిసలు

**కర్నూలు న్యూసిటి, నవంబరు 9, ప్రభాతవార్తః** ఆచార్యులను అడుగడుగునా అవమానిస్తు కట్టుబానిసలుగా పాలకులు చుసు ్తన్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బహుజన టీచర్స్ నాయకుడు రామశేషయ్య అన్నారు. ప్రభుత్వమే దోపిడిదారుడిగా మారి ఆచార్యుడు అనే పదం వినగానే ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తుందని విమరి ్శంచారు. ఆచార్యుడు ఒక గొప్పవిద్యావేత్త, సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపగల మహోన్నతుడని అనేక పరిశోధనలు చేసి కొత్త అవిష్కరణలు గావించి జ్ఞాని అని అలాంటి ఆచార్యుడు నేడు విశ్వవిద్యాలయల్లో కనీస వేతనాలకు నోచుకోక అర్థకాలితో అలమటిస్తుంటే పాలకులు, పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు 25 వరకు ఉనా ్నయని ప్రతివిశ్వవిద్యాలయంలో కేవలం 10 శాతం మంది మాత్రమే రెగ్యులర్ ఆచార్యులు ఉన్నారన్నారు. మిగిలిన 90 శాతం కాంట్రాక్టు పద్ధతిలో దాదాపు 20 సంవత్సరాలుగా సహాయ ఆచార్యులుగా వెట్టిచాకిరి చేస్తున్నారని తెలిపారు. ఏదోఒకరోజు మమ్ములను క్రమబద్ధికరణ చేయకపోతారా అన్న చిరు ఆశతో జీవితం నెట్టుకొస్తున్నారని తెలిపారు. అన్ని అర్హతలున్నప్పటికి కనీస వేతం పొందలేకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. అర్హతలు లేని వారిని సలహాదారులుగా పెట్టుకొని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దురి ్వనియోగం చేస్తున్న పాలకులు రేయింబవళ్ల శ్రమపడుతున్న వారి పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఎమె ్మల్సీ ఎన్నికల్లో భాగంగా కరూ ్నలు, కడప,అనంతపురం జిల్లాల్లో పర్యటించినప్పుడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బహుజన టీచర్స్‌అసోసియేషన్ నాయకుడి దృష్టికి బాధితులు అనేక సమస్యల పరిష్కారం కొరకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

## ఉపాధిహామి పథకంలో ప్రతిఒక్కరికి పనికల్పన

**బండిఆత్మకూరు, నవంబరు 9, ప్రభాతవార్తః** అజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ అధికారుల అదేశాల మేరకు బండిఆత్మకూరు మండలంలో ఉపాధిపథకంలో చేపట్టబోయే పనులను గుర్తించడానికి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వాసుదేవ గుప్తా అధ్వర్యంలో ఉపాధిహామి పథకం సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈసందర ్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలో ఉపాధిహామి పథకంలో పనికోరే ప్రజలందరికి పని కల్పించేవిధంగా చర్యలుతీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఈకార్యక్రమానికి అయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయితీ సెక్రెటరీలు హాజరై గ్రామంలో చేపటా ్టల్సిన పనుల గురించి చర్చించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఓ వసుధ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామి క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకుంటే మంచిది

– రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి

– జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతి రహిత ప్రభుత ్వమన్నారు...

**వెల్దుర్తి,నవంబర్9,ప్రభాతవార్త :** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతి రహిత ప్రభుత ్వమని రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి అన్నారు.స్థానిక సొసైటీ కార్యాలయంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి అధ్యక్షతన బుధవారం ఆయన వెల్దుర్తి జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,మండల వైకాపా నాయకులు మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి సర్పంచ్‌గా ఉండే అర్హత లేదని పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు వెల్దుర్తిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడడం జరిగిందన్నారు.2014లో వెల్దుర్తి సొసైటీ అధ్యక్షురాలుగా కంగాటిశ్రీదేవి రాజకీయంలోకి వచ్చారన్నారు.ఆ తర్వాత కెబినెట్ హోదాలో కెడిసిసిబి చైర్మెన్‌గా,నాబార్డు సభ్యురాలిగా రైతులకు సేవలు అందించారన్నారు.అభాండాలు వేయడం,రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడాన్ని వైకాపా తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి పత్తికొండ ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నీతి నిజాయితీగా పోటి చేశామన్నారు.రాష్ట్రమంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్న సమయంలో 32వేల ఓట్లు నారాయణరెడ్డికి వచ్చాయన్నారు.వైకాపాతో మేము కలిసి ఉంటే నాడు మాదే విజయమన్నారు.ఆ సమయంలో కెఇ క్రిష్ణమూర్తి తెదేపా తరపున బరిలో ఉండి కేవలం 5వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారన్నారు. వెల్దుర్తిలో ఓ నాయకుడు తమ పేర్లు చెప్పి అక్రమాలకు పాల్పడ్డారని కెఇ శ్యాంబాబు తెదేపా కార్యకర్తల సమావేశంలో స్వయంగా మాట్లాడారన్నారు.నష్టపోయిన బాధితులకు మీరే న్యాయం చేయాలన్నారు.ప్రజలకు సేవ చేసి మంచిపేరు తెచ్చుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,మండల వైకాపా నాయకులు మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,రత్నాపల్లి రమణారెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,భాస్కర్‌రెడ్డి,బుక్కాపురం శంకర్‌రెడ్డి,నార్లాపురం సర్పంచ్ కోటిరెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి,రాధాక్రిష్ణారెడ్డి,మాధవస్వామి, గోపాల్‌రెడి ్డ,నర్సాపురం సర్పింగ్ క్రిష్ణారెడ్డి,క్రిష్ణారెడ్డి,గోవర్దనగిరి సర్పంచ్ యల్లరాముడు, సీతారామయ్య,శేఖర్‌చౌదరి,వైఎస్ ఎంపిపి రంగడు,వెంకటనాయుడు,మహేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గౌరమ్మ పండుగ

**ఆలూరు,నవంబరు 9,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలో నేడు గౌరమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరుగనుంది. పట్టణంలోని కోటవీధిలో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం నందు శ్రీ గౌరీమాతను ప్రత్యేక అలంకరణతో అమ్మవారిని కూర్చోబెట్టారు. అలాగే బుధవారం సాయంత్రం చిన్నారులు,మహిళలు చక్కెర హారతులతో మరియు నోములు నోచి గౌరీమాతకు హారతినిచ్చారు. అనంతరం శ్రీ గౌరీమాతను రాత్రి గ్రామపురవీధులు ఊరేగిస్తారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మల్లికార్జునస్వామి,ఎర్రిస్వామి,ఆలయ కమిటీ సభ్యులు,పట్టణ భక్తాదులు పాల్గొననున్నారు.

## వలసల నివారణకు ప్రతిఒక్కరికి ఉపాధి కల్పించాలి

**దేవనకొండ,నవంబరు 9,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు వెళ్లకుండ ప్రతిఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని ఏపిడి పద్మావతి సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని ప్రతికూలీకి 100రోజుల పనిదినాలు కల్పించాల్సిన భాధ్యత ప్రతిఒక్క ఉపాధి సిబ్బందిపై ఉందనా ్నరు. వలసలు నివారించేందుకు టామ్(దండోరా)వేయించి ఉపాధి పనులపై అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటి నుండి ఉపాధి పనులకు హాజరయ్యే ఉపాధి వేతనదారులకు ఎన్ఎంఎంఎస్ ఏపిపి నుండి ఉదయం,మధ్యాహ్నం హాజరు(విత్‌ఫోటో)పంపాలని ఇది తప్పని సరి అన్నారు. కొలతల ప్రకారం పనిచేయించి రూ.257లు వచ్చేవిధంగా ప్రతి వేతనదారుడు తీసుకోగలిగేలా వేతనదారులతో పనిచేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కృష్ణమూర్తి ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రాణదాత సేవా పురస్కారానికి ఎంపిక

**వెలుగోడు,నవంబర్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్పనూరు గ్రామానికి చెందిన రక్తదాత కురువ సుద్దుల అంకన్న 26 ఏళ్ళ వయస్సులోనే 26 సార్లు రక్తదానం, 22 సార్లు రక్తకణాలు దానం చేసిన దాతగా రాష్ట్రస్థాయి ప్రాణదాత సేవా పురస్కారానికి ఎంపిక అయ్యారు. కర్నూలు, నంద్యాల, ఆదోని ప్రాంతాలలో ఎవరికి రక్తం అవసరం అయిన వారికి రక్తదాతలను సమకూర్చి, రక్తదానంతో పాటు రక్తదాన అవగాహన సదస్సులు, అన్నదాన కార్యక్రమాలు చేయడం ద్వారా సమాజానికి తన వంతు సేవలు అంధిస్తున్న అంకన్నను గుంతకల్లు రెడ్‌డ్రాప్ యువజన సేవా సమితి 11వ వార్షికోత్సవం సంధర్భంగా పురస్కారానికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పోచిమిరెడ్డి సేవాదళ్ ఆదర్వర్యంలో గర్బిణులకు అన్నదానం

**పత్తికొండ,నవంబరు 9,ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన గర్బిణులు వారి సహాయకులకు పోచిమిరెడ్డి సేవాదళ్ ఆద్వర్యంలో బుధవారం అన్నదానం ఏర్పాటు చేశారు. వైద్యురాలు నవ్యశ్రీ మరియు పోచిమి రెడ్డి మురళీధర్‌రెడ్డి కూతురు జాహ్నవిరెడ్డి గర్బిణులకు భోజనం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి నెల ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం వచ్చే గర్బిణులకు సేవాదళ్ ఆద్వర్యంలో పౌష్టికాహారం అందచేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా గరి ్బణులకు వారి సహాయకులకు భోజన సదుపాయాన్ని కల్పించారు. పోచిమిరెడ్డి సేవాదళ్ అందిస్తున్న సేవల పట్ల గర్బిణీలు హర్షం వ ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి దేవరగట్టు లక్ష్మి,వార్డు మెంబర్లు బోడా సావిత్రి,లైట్ నాగరాజు,ఎక్స్ ఎంపిటీసి గణపతి,సాబ్దిన్,నూర్ భాషా,బోడా శీను మరియు సేవాదల్ సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన డీఎల్‌డీఓ

**గడివేముల, నవంబర్09, ప్రభాతవార్త ;** మండలంలోని దుర్వేసి సచివాలయాన్ని, గడివేముల సచివాలయం–01ను బుధవారం డీఎల్‌డీఓ జనార్దన్ సందర్శించారు. సిబ్బంది మరియు వాలంటీర్లతో సమావేశమయ్యారు. సంక్షేమ పథకాలపై, సిబ్బంది విధుల నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఈఓపీఆర్డఈ, సర్పంచ్ ఎం.మమత, పీఎస్, సిబ్బంది పాల్గన్నారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులకు ఆయన పలు సూచనలు ఇస్తూ సచివాలయాల నిర్వహణపై పూర్తి బాధ్యత మీదేనని, తప్పకుండా అన్నిశాఖల సిబ్బందితో పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ ఈ–కేవైసీ త్వరలో వాలంటీర్ల ద్వారా పూర్తి చేయించాని ఆదేశించారు. సిబ్బంది అందరూ తప్పకుండా టైంకు బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలన్నారు. వాలంటీర్లు కూడా వారంలో మూడుసార్లు బయోమెట్రిక్ అటెండెన్స్ వేయించాలని ఆదేవించారు. స్పందన కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ విజయ్‌సింహా రెడ్డి, ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా, హౌసింగ్ డీఈ, ఏఈ, పీఎస్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరమ్మ పండుగ

**ఆదోని రూరల్,నవంబరు 9,ప్రభాతవార్త :** పట్టణ శివారులోని పర్వతాపురంలో షణ్ముకప్ప ఇంట్లో, ఆంజనేయస్వామి దేవాలయంలో గౌరమ్మ పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారు లు, పెద్దలు,మహిళలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గౌరమ్మకు నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అదేవిధంగా కపటి గ్రామంలో గౌరమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు. మహిళలు,చిన్నారులు గౌరీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**పత్తికొండ,నవంబరు 9,ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవా దినోత్సవం పురస్కరించుకొని కెపిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆద్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జ్ దివ్య పాల్గొని చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. సత్వర న్యాయం లోక్ అదాలత్ ధ్యేయమని రాజీమార్గం రాజ మార్గమని అందరూ కలిసిమెలిసి హాయిగా జీవించాలని సివిల్ జడ్జి దివ్య వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరి జి.కాశీ విశ్వనాథ్,న్యాయవాదులు వై.మదుబాబు,వాసుదేవనాయుడు, లక్ష్మణ్,మైత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు రామ్మోహన్,కె.లక్ష్మీనారాయణ ఎస్.ఖాజా హుస్సేన్,లింగన్న,జంబన్న పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఓర్వకల్, నవంబర్09, ప్రభాతవార్త ;** అధిక వర్షాల కారణంగా పంటలు వేసి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ, ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వర్షాలు రావడంతో రైతులు ప్రధాన పంటలైన ఉల్లి, మిరప, వరి, పత్తి, వేరుశనగ, కంది, ఆముదం, జొన్న, కొర్ర మొదలగు పంటలను వేశారన్నారు. అప్పులు చేసి పంటలను సాగుచేయగా, ఇటీవల కురిసిన వర్షాలకు పంటలన్నీ దెబ్బతిన్నాయన్నారు. అలాగే నకిలీ పత్తి విత్తనాలతో కూడా రైతులు నష్టపోవడం జరిగిందన్నారు. వెంటనే రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు సి.మహేష్, సీపీఐ మాజీ మండల కార్యదర్శి పి.దస్తగిరి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎ.ఈశ్వర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్, రైతుసంఘం నాయకులు గోపాల్‌రెడ్డి, సుధాకర్, గుట్టపాడు, శకునాల రైతులు నాగరాజు, గిరి, రమణ, బాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక పర్యటనకు వెళ్ళిన పీఠాధిపతి

**మంత్రాలయం,నవంబర్ 9,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు బుధవారం ధార్మిక పర్యటనకు వెళ్ళినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు.అదేవిధంగా పీఠాధిపతి ఈనెల 11న కాళహస్తి,12న తిరుమల,13న తిరుచానూరు పద్మావతమ్మ ఆలయాలను దర్శించనున్నట్లు పేర్కొన్నారు.తిరిగి 13న మంత్రాలయం చేరుకుంటున్నట్లు వెల్లడించారు.భక్తులు గమనించాలని కోరారు.

## వినాయక ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం

**పత్తికొండ,నవంబర్9,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో రూరల్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆశ్రమంలో హోసూరు రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో వినాయక ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,వినాయక ఆసుపత్రి పొప్రైటర్ హరీష్,ఉప్పర బాలప్పల ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యసేవలు అందించారు.డాక్టర్ తారక్ రత్నం వృద్దులకు బీపీ,షుగర్ లాంటి జబ్బులకు ఉచితంగా వైద్యం చేసి మందులను పంపిణీ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.వినాయక్ ఆసుపత్రి పొప్రైటర్ హరీష్ 28వ జన్మదినం సందర్బంగా ఆయను వృదా ్ధశ్రమంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.వృద్దులతో కలిసి ఆయన జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వినాయక ఆసుపత్రి ఆధ్వర్యంలో అనాధలకు మా సేవలు ఎల్లవేళలా ఉంటాయని వారు తెలిపారు.పేద,బడుగు,బలహీన వర్గాలకు చెందిన వృద్దులకు వైద్య సేవలు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వృద్దులు తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి కురువలను ఎస్సీ జాబితాలో చేర్చవద్దు..

**కోసిగి, నవంబరు 9, ప్రభాతవార్త :** మాదాసి–మాదారి కురువలను ఎస్సీ జాబితాలో చేర్చవద్దని కోరుతూ కోసిగి మండల దళిత సంఘాలు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించారు.. ఈ సందర్బంగా ఎంఆర్‌పియస్ నాయకులు దుర్గప్ప, చింతకుంట నాగరాజు, బుడగజంగాల నాయకులు అయ్యప్ప, మాలమహానాడు నాయకులు నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదారి–మాదాసి కురువులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు జీవో నం 53ను అమలు చేయడం జరిగిందన్నారు.. అయితే ఈ జీవో ద్వారా అసలైన ఎస్సీలు అందుకు ఉన్న ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు..ముఖ్యంగా ఆర్థిక పరమైన విషయాలు, ఉద్యోగ నియమకాలు, రాజకీయంగా ఎంతో నష్టపోయే అవకాశ ముందన్నారు.. కావున జారీ చేసిన జీవో నం.53ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే ఎస్సీ జాబితాలో సుమారు 59 ఉపకులాలు ఉన్నాయని, వీటికి సంబందించిన రిజర్వేషన్‌లను అమలు చేయటంలోనే ప్రభుత్వాలు అన్యాయాలు చేస్తున్నాయని, మరి ఇప్పుడు మాదారి–మదారి కురువలను కూడా ఎస్సీ జాబితాలో చేర్చడంతో పరిస్థితి ఇంకా దారుణంగా మారే అవకాశం ఉందన్నారు.. కావున ప్రభుత్వం దీనిని గుర్తించి జారీ చేసిన జీవోను వెంటనే తిరిగి తీసుకోవాలని కోరారు.. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ రుద్రగౌడ్‌కు అందించారు.. దళిత సంఘాల నాయకులు ప్రకాష్, సామేల్, ఈరన్న, తదితర ఉపకులాల నాయకులు పాల్గొన్నారు..

## సమయపాలన పాటించండి

**ఆదోని రూరల్,నవంబరు 9,ప్రభాతవార్త :** సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపిడిఓ గీతావాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దిబ్బనకల్, పెద్దతుంబళం గ్రామ సచివాలయాలను ఆమె తనిఖీ చేశారు. అలాగే జిజిఎంపి ఎస్‌డబ్ల్యూపిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమయపాలన పాటించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉచ్చప్ప,పంచాయతీ కార్యదర్శి నాగరాజు,మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం

**వెలుగోడు,నవంబర్ 9,ప్రభాతవార్త:** కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు అంతా ఏకమై కాపాడుకుందామని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, కె.వి.పి.యస్.నాయకులు రామదాసు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక కార్యాలయంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ పాధి హామీ పథకానికి రూ.25 వేల కోట్లను బడ్జెట్‌లో తగ్గించిందని, ఉపాధి హామీలో మార్పులు తీసుకువచ్చి ఉపాధి మేట్లకు పారితోషికం కూలీలకు సమ్మర్ అలవెన్స్‌లను, నీటిని పలు సౌకర్యాలను తొలగించిందని వారు తెలిపారు.ఉపాధి కూలీలకు కనీస వేతనం అమలు కావడంలేదని,పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలకు రోజుకు రూ.600 వందలు పెంచుతు 200 రోజులు పని కల్పించాలన్నారు. ఈ నెల 27,28 తేదీలలో బేతంచెర్లలో జరిగే వ్యవసాయ కార్మిక జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు తెలిపారు. అనంతరం నూతన మండల కమీటీని ఎన్నుకున్నారు.

## పెద్దబావి వైపు ఇంటివాకిలి పెట్టకూడదంటూ అభ్యంతరం

**హొళగుంద,నవంబరు 9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని వీరశైవ యూత్ సంఘం నాయకులు ఊరు పెద్దబావి వద్ద షాలీజిలాన్ కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి పెద్దబావి వైపు వాలికి పెట్టకూడదని వీరశైవ లింగాయతీలు గాలివీరభద్రగౌడ్,సిద్దప్ప, జంబన్న, మహదేవప్ప,వీరప్ప,శివన్నలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ప్రధానంగా పెద్దబావికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే పెద్దబావికి పోవుటకు వెళ్లే స్థలం ఆక్రమణకు గురైందని ప్రస్తుతం షాలీ జిలాన్ నిర్మిస్తున్న ఇంటికి పెద్దబావి వైపు వాకిలిపెడితే పెద్దబావి వద్ద పూజలు చేసేటప్పుడు మేళతాళాలతో వెళ్లేందుకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు. పెద్దబావి వైపు వాకిలి పెట్టకుండ,స్థలం ఆక్రమణకు గురికాకుండ చర్యలు తీసుకోవాలని వారు ఇంచార్జ్ ఎంపిడిఓ దాసునాయక్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లకు వినతిపత్రం అందచేశారు.

## పేదలు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జూనియర్ సివిల్ జడ్జి కిశోర్ కుమార్



జడ్జి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తున్న న్యాయవాదులు

**బనగానపల్లె,నవంబర్9,ప్రభాతవార్త:** చట్టం దృష్టిలో అందరు సమానులేనని న్యాయం పొందడంలో ధనిక,బీద అన్న తేడా లేదని పేదలందరూ ఉచిత న్యాయసహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కిశోర్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జాతీయ న్యాయసేవ దినోత్సవం సందర్భంగా బనగానపల్లె కోర్టు నుండి పెట్రోల్‌బంకు వరకు న్యాయవాదులతో కలిసి జూనియర్ సివిల్ జడ్జి కిశోర్ కుమార్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కోర్టు ఆవరణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జడ్జి కిశోర్ కుమార్ మాటాడుతూ బలహీన వర్గాల వారికి న్యాయ విధానం అందుబాటులోకి తేవడం కోసం వారికి సామాజిక న్యాయం కల్పించడం కోసం 1976 లో భారత రాజ్యాంగాన్ని సవరించి బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతగా తీసుకున్నరన్నారు.ఇందుకోసం మండలస్థాయిలో న్యాయసేవాధికార సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.షెడ్యూల్ కులం మరియు తెగకు చెందిన వారు ఆర్థికంగా వెనుకబడిన వారు స్త్రీలు,పిల్లలు,మతిస్థిమితంలేనివారు,అవిటివారు,పారిశ్రామిక కార్మికులు,లక్ష రూపాయలకు ఆదాయం తక్కువ ఉన్నవారు మండల న్యాయసేవ సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చునన్నారు.ఇందుకు సంబంధించి పేదవారు మండల న్యాయసేవాధికార సంస్థకు వారి వివరాలు తెలిపి కావాల్సిన పరిష్కారాన్ని వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఇలాంటి వారికి న్యాయవాదుల ద్వారా ఉచితంగా న్యాయసహాయం అందుతుందని జడ్జి తెలిపారు.ఆయా కోర్టుల్లో జడ్జిమెంట్ కాపీలు ఉచితంగా పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ ర్యాలీ మరియు కోర్టు వద్ద జరిగిన సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ఎం.పరుశురామిరెడ్డి,టి.మాధవరెడ్డి, ఆజాంహుస్సేన్,ఖాజా,బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.ఆర్.జగన్నాథరెడ్డి,కార్యదర్శి నరసింహారెడ్డి,ఎం.రఘురామిరెడ్డి,వి.ఆర్.ప్రకాష్‌రెడ్డి, హుస్సేన్,యుసూఫ్ హుస్సేన్,టి.వెంకటేష్,షేక్షావలి,బాలుడు,మహిళ న్యాయవాది తులసీశ్వరమ్మ,అల్లావుద్దీన్,దస్తగిరిబాబు,ఇర్ఫాన్ హుస్సేన్,విక్రమ్ మరియు ముజాహిద్,యు.రాజశేఖర్,ఎస్ఐ శివ శంకర్ నాయక్,కోర్టు సిబ్బంది భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో.. వృద్ధురాలిపై హత్యాయత్నం

### - తాగుబోతులు వీరంగం - పోలీస్ పెట్రోలింగ్ లేకపోవడం విశేషం



హత్యయత్నానికి గురైన వృద్ధురాలు

**నంద్యాల, నవంబరు 9, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో తాగుబోతులు వీరంగం సృష్టిస్తున్నారు. మద్యం మత్తులో యువకులు ఏమిచేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి నంద్యాల పట్టణంలో చోటుచేసుకుంటుంది. గతంలో మద్యం మత్తులో ఓ హోంగార్డును, ఓ కానిస్టేబుల్ ను పట్టణంలో దారుణంగా హత్య చేశారు. పోలీసులు తాత్కాలికంగా చర్యలు తీసుకున్నప్పటికి దీర్ఘకాలిక చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే అరోపణలు పట్టణంలో వినబడుతున్నాయి. మంగళవారం రాత్రి పట్టణంలో జరిగిన సంఘటనపై ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీ బవనాశి నగర్‌లో గత 30 సంవత్సరాలుగా ఓబులమ్మ, భర్త రంగసాయిలు పూరిగుడిసెలో నివాసం ఉంటున్నారు. పూరిగుడిసె పక్కన కొందరు యువకులు మద్యం తాగుతుండగా 60 సంవత్సరాలు వయస్సున్న ఓబులమ్మ వారి వద్దకు వెళ్లి మద్యం ఎందుకు తాగుతున్నారు ఇక్కడ అంటూ ప్రశ్నించారు. అనంతరం కొందరు ఆమె పూరిగుడిసెలోకి వెళ్లి మంచిగా నటిస్తు వివరాలు తెలుసుకున్నారు. భర్త రంగసాయి పక్షవాతంతో బాధపడుతున్నాడని తెలుసుకొని వారికి బిర్యాని పొట్లం తెచ్చిఇచ్చారు. అనంతరం లైట్లు అర్పివేసిన తరువాత నిద్రపోతున్న సమయంలో ఇద్దరు యువకులు ఓబులమ్మ వద్దకు వచ్చి హత్యయత్నం చేయబోయారు ఆమె గట్టిగా కేకలు వేయడం జరిగింది. ఒకకత్తిని తీసి బెదిరించారు. కత్తినిమేడచుట్టు కొసుకుపోయింది. భర్తరంగసాయి పక్షవాతంతో ఉన్నప్పటికి తనభార్యను రక్షించుకోవడానికి కేకలు వేశారు. ఈసమయంలో కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు రావడంతో పారిపోయారు. అయితే సెల్‌ను అక్కడే మర్చిపోయారు. సెల్‌ను తీసుకొని ఓబులమ్మ సోదరుడు ఓబులేసుతో కలిసి తన కుతూరు ఇంటికి వెళుతుండగా యువకులు బలవంతంగా సెల్‌ను తీసుకొని పారిపోయారు. ఓబులమ్మను చికిత్సనిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పట్టణంలో జరుగుతుండడంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## నేడు తుగ్గలికి ఎస్‌సి కమీషన్ చైర్మన్ రాక

**తుగ్గలి,నవంబరు 9,ప్రభాతవార్త :** నేడు తుగ్గలికి ఎస్‌సి రాష్ట్ర కమీషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్ రానున్నట్లు ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ తెలిపారు. మండల కేంద్రమైన తుగ్గలిలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎస్‌సి కమీషన్ చైర్మన్ చేతుల మీదుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సభనుద్దేశించి ఎస్‌సి కమీషన్ చైర్మన్ ప్రసంగించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రతిఒక్కరు సేవాదృక్పథంతో మెలగాలి

**మద్దికెర,నవంబరు 9,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు సేవా దృక్పథంతో మెలగాలని మంగళ వీరేంద్ర,మంజుల దంపతులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మద్దికెరలోని శివజ్యోతి వృద్ధాశ్రమంలో మంగళ వీరేంద్ర,మంజుల దంపుతలు బ్యాండ్ మాస్టర్ లక్ష్మయ్య జ్ఞాపకార్థం వృద్ధులకు పండు అందించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ,రామాంజనేయులు,మేస్త్రి దీప,ధనలక్ష్మి, మురిస్వామి తదితరులు పాల్గొన్నారు.

**హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం :-** 1993ఎస్ఎస్‌సి(10వ తరగతి) బ్యాచ్‌కు చెందిన బాబా ఫక్రుద్దీన్‌కు గుండెనొప్పి రావడంతో విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వారు రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు.

## నకిలీ పత్తివిత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఆలూరు,నవంబరు 9,ప్రభాతవార్త :** నకిలీ పత్తివిత్తనాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకొని అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న,సిఐటియు మండల నాయకులు తిమ్మప్పలు కోరారు. బుధవారం మండల పరిధిలోని అగ్రమారం గ్రామంలో నాసిరకం పత్తి విత్తనాలు వేసి నష్టపోయిన రైతులు నారాయణ,వన్నూరు,వీరేష్‌ల పత్తి పొలాల్లో ఏపి రైతు సంఘం బృందం పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలను ప్రైవేటు కంపెనీలు యధేచ్చగా రైతులకు అమ్మి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని రైతులు మాత్రం పత్తి పంట వేసి అప్పులు చేసి దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలపైన గత సంవత్సరం ఉన్నతాదికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లి కంపెనీలపైన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న కంపెనీలపైన చర్యలు తీసుకోకపోవడంతో ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున నకిలీ పత్తి విత్తనాలు వివిధ రాష్ట్రాల నుండి ప్రాంతాల నుండి తెచ్చి జిల్లాలో యధేచ్చగా రైతులకు అమ్మారన్నారు. ఒక్క అగ్రహారం గ్రామంలోనే దాదాపు 50మంది రైతులు 600 ఎకరాలలో పత్తి సాగు చేశారన్నారు. ఇలా జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఎకరాలలో రైతులు పత్తి విత్తనాలను వేసి మోసపోయారన్నారు. పైరు ఏపుగా పెరిగినా రెండు,మూడు కాయలున్న ఎర్ర దుమ్ము తెగులు తలిగి రాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాదికారుల జిల్లా వ్యాప్తంగా ఏఏ కంపెనీలు ఎంతమంది రైతులకు నకిలీ పత్తి విత్తనాలు ఇచ్చారో పరిశీలన చేసి నష్టపోయిన రైతంగానికి ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే నేడు జిల్లా కలెక్టర్ కార్యలయం నందు జరిగే నిరసనను జయప్రదం చేయాలన్నారు.

## పాఠశాల సమీపాన స్పీడ్‌బ్రేకర్లు వేయాలి

**ఆలూరు,నవంబరు 9,ప్రభాతవార్త :** మండలంలోని ప్రదాన రోడ్ల సమీపంలో ఉన్న రహదారులకు స్పీడ్ బ్రేకర్లు వేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు,ఉపాధ్యక్షుడు రవిలు కోరారు. బుధవారం పెద్దహోతూరు గ్రామంలో కర్నూలు,బళ్లారి ప్రధాన రహదారి పక్కనున్న ఎంపిపి ,జడ్ హైస్కూల్,ఆదిఆంధ్ర పాఠశాలల సమీపంలో స్పీడ్ బ్రేకర్లు వేయాలని గ్రామ సచివాలయం ముందు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్‌అండ్‌బి అధికారులు, గ్రామ,మండల అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్లాలంటే ప్రధాన రోడ్డును దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. మండలంలోని రహదారుల పక్కనున్న గ్రామాలు,పాఠశాలలకు సమీపాన ప్రధాన రోడ్డుపై స్పీడ్‌బ్రేకర్ వేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు స్పందించకపోతే రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు,నరసింహ,మల్లి,నరేంద్ర,విద్యార్థులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## 'జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన క్రీడాకారిణి'



**కొలిమిగుండ్ల, నవంబరు 9, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లకు చెందిన బేస్‌బాల్ క్రీడాకారిణి బోయ చంద్రిక జాతీయ స్థాయి పోటీల్లో రాణించి, అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ట్రోఫీని అందించారు. ఈమేరకు పంజాబ్ రాష్ట్రంలో జరిగిన బాలికల సబ్ జూనియర్ చాంపియన్‌షిప్ బేస్‌బాల్ జాతీయ మీట్ పోటీల్లో ఈంధ్రప్రదేశ్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. దీంతో జట్టు కెప్టెన్ చంద్రిక పంజాబ్ రాష్ట్ర మంత్రి నుండి ట్రోఫీని అందుకున్నారు. ఈమేరకు బేస్‌బాల్ జాతీయ సెక్రటరీ హరిష్‌కుమార్ భరద్వాజ్, రాష్ట్ర సెక్రటరీ మల్లికార్జునరెడ్డి చంద్రికను ప్రత్యేకంగా అభినందించారు. చంద్రిక కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని కావడం గర్వంగా వుందని ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, తెలుగు పండిట్ వైవిఎస్.నారాయణరెడ్డి పెర్కొన్నారు.

## టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుని కలిసిన నాయకులు





**కౌతాళం, నవంబర్09, ప్రభాతవార్త ;** వియవాడలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడిని బుధవారం మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ నాయకులు కలిశారు. మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ సీనియర్ బీసీ నాయకులు, కౌతాళం మండల టీడీపీ కన్వీనర్ ఉలిగయ్య, కర్నూలు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు, కోసిగి మాజీ సర్పంచ్ పి.ముత్తారెడ్డి, డీసీస మాజీ అధ్యక్షులు పల్లెపాడు రామ్‌రెడ్డిలు వారిని కలిసి పూలమాలలు, దుశ్శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి, నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. తాగునీరు, సాగునీరు సమస్యలపై మాట్లాడడం జరిగిందన్నారు. అలాగే ఐదు ఎత్తిపోతల పథకాల గురించి కూడా చర్చించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి గెలుపుకు కృషి చేయాలని, 2024లో బీసీల టికెట్ గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యర్కమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, పల్లిపాడు బుజ్జి, సెట్లర్స్ రాజు, ఓబుళాపురం సిద్ధయ్య, చిన్నబాబు, రవి, పట్టాభి, చిన్నబాబు, రవి, సర్పంచ్ గోవిందు, సొట్టయ్య, కోసిగి టౌన్ అధ్యక్షులు చింతలగేని నర్సా రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ కళావేదిక మండల కమిటీ ఎన్నిక

**దేవనకొండ,నవంబరు 9,ప్రభాతవార్త :** రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ(ఆర్‌సిసి) అనుబంధమైన రాయలసీమ కళావేదిక దేవనకొండ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌సిసి జిల్లా సహాయ కార్యదర్శి ఆస్పరి రాజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. రాయలసీమ అంటేనే కళలకు పుట్టినిల్లు అని ఇక్కడ కోలాటం,చెక్కభజన,గురవయ్యలు,పౌరాణిక పద్యనాటకం,యక్షగానంలాంటి పురాతన కళారూపాలు ఉన్నాయన్నారు. దేవనకొండ మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో కళాకారులు ఉన్నా ఇప్పటివరకు ప్రభుత్వం కళాకారుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీనివల్ల కళాకారులు ఉపాధి కోల్పోయి కళలు అంతరించి పోతున్నాయని, కళలు బ్రతకాలంటే కళాకారులను ఆదుకోవాలని కోరారు. రాయలసీమ కళావేదిక జిల్లా అధ్యక్షులు బేలగల్ రాంచరణ్ మాట్లాడుతూ కళాకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అలారుదిన్నె పురుషోత్తం,కార్యదర్శి తెర్నేకల్ నాగరాజు,కోశాధికారిగా అలారుదిన్నె శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా అంజనేయ, ఈరప్ప,సహాయ కార్యదర్శులుగా పెద్దయ్య,నల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా నర్సన్న,నారాయణ, మీడియా ఇంచార్జ్‌గా కౌలుట్ల,కమిటీ సభ్యులుగా కృష్ణగౌడ్,సుబ్రమణ్యం, లక్ష్మయ్య, తిమ్మప్ప,హనుమన్న,నరసింహులు,లక్ష్మన్న,మహానంది,బసప్ప,బజారి,టీం డైరెక్టర్లుగా ఏసేపు,తిక్కయ్యలను ఎన్నుకున్నారు.

## భవితకేంద్రంలో దివ్యాంగులకు ఫిజియోథెరపి

**పగిడ్యాల, నవంబరు 9,ప్రభాతవార్త :** పగిడ్యాల భవితకేంద్రంలో ప్రతి బుధవారం ఫిజియోథెరిపి క్యాంపు నిర్వహిస్తున్నట్టు ఫిజియోథెరిపిస్టు కృష్ణప్రియ తెలిపారు.ఈ కేంద్రాన్ని ఎంఇఓ సుభాన్ పరిశీలించారు. ఈ క్యాంపులో మండలంలోని వివిధగ్రామాల్లో ఉన్న 15మంది దివ్యాంగులైన పిల్లలు క్యాంపుకు వస్తారనీ కృష్ణప్రియ తెలిపారు. ఐఈఆర్‌టిఎస్ పి.రామకృష్ణయ్య, జి.అరుణ, కేర్‌టేకర్ రేణుక, దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్‌సిల సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన రాఘవేంద్ర

**మద్దికెర,నవంబరు 9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో అకస్మాత్తుగా తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావుకు మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు రాఘవేంద్ర ఎస్‌సిలకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అర్జీరూపంలో అందచేసినట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల క్రితం ప్రభుత్వం వారు మాదిగలకు సర్వేనంబర్ 444/బి,ముందు 124మంది ఒక్కొక్కరికి 0.02సెంట్ల కొలతల ప్రకారం ఇంటి స్థలం మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే పట్టాలు రద్దు పరచడానికి అగ్రకులస్తులు అధికారులపై మరియు రాజకీయ నాయకులపై ఒత్తిడి పెంచుతూ మాపై దాడులకు పథక రచనలు చేస్తూ కుట్రపన్నుతున్నారన్నారు. గతంలో 1983లో మా కులంపై నిర్ధాక్షంగా హింసించి కొట్టి సాంఘిక పరిష్కారం చేశారని 1994లో 8మంది మాదిగలపై కక్షకట్టి 8మందిని వేటకొడవళ్లతో దాడి చేసి మమ్మల్ని బహిష్కరించడం జరిగిందని,1996లో వైశ్యల పిండి మిల్లులో అతికిరాతకంగా మా ఆడబిడ్డపై అత్యాచారం చేశారని ఇలాంటివి మరలా పునరావృతం కాకుండ ఉండాలంటే కేవలం ఎస్‌సిలకు ఈ పట్టాలు కేటాయించాలని కలెక్టర్‌కు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. హరిజనుల స్మశానవాటికకు సంబంధించిన స్థలం పరిపోవడం లేదు అనగానే కలెక్టర్ స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

## గడప గడప కార్యక్రమం జయప్రదం చేయండి

**చిప్పగిరి,నవంబరు 9,ప్రభాతవార్త :** నేడు చిప్పగిరి మండలంలోని దేగులపాడు గ్రామంలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు జరగబోయే గడపగడపకు కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,ఆలూరు తాలుకా వైసీపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిదులు,మండల అధికారులు,సచివాలయ సిబ్బంది,వైసీపి నాయకులు,కార్యకర్తలు హాజరై దేగులహాల్ గ్రామంలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి నరసింహులు,వైసీపి నాయకులు శ్రీదర్,అజయ్,రాజన్న,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై గ్రామసభలు

**తుగ్గలి,నవంబరు 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జి ఎర్రగుడి,శభాష్‌పురం గ్రామ పంచాయతీలలో గత రెండేళ్లలో జరిగిన ఉపాధి పనులపై గ్రామ సచివాలయాల్లో జి ఎర్రగుడి,చిగుర్లగుట్ట తాండ సర్పంచ్‌లు జిట్టా లక్ష్మీదేవి,లక్ష్మితో పాటు ప్రజా ప్రతినిధులు జిట్టా నాగేష్,రామచంద్రారెడ్డిలు శభాష్‌పురం గ్రామ సర్పంచ్ పుష్పావతితో ఆ గ్రామ ప్రజాప్రతినిధులు,గ్రామపెద్దల సమక్షంలో ఉపాధి హామీ అధికారులు,స్టేట్ రీసోర్స్ పర్సన్ మూర్తిలతో పాటు డిఆర్‌పిల ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులు, పలు రికార్డులను పరిశీలించి డిఆర్‌పిలు గ్రామసభలో వెల్లడించారు. పలు వివరాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. 15న ఉపాధి హామీ పనులపై బహిరంగ చర్చావేదిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రామకృష్ణ,పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,టిఏలు రామకృష్ణ,జిసి రామాంజనేయులు,కంప్యూటర్ ఆపరేటర్లు అరుణ్,నరసింహా, జి ఎర్రగుడి,ఫీల్డ్ అసిస్టెంట్ రామునాయక్,శభాష్‌పురం ఫీల్డ్ అసిస్టెంట్ సందీప్,గ్రామపెద్దలు, కూలీలు పాల్గొన్నారు.

## నలుగురికి జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్

### కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, సిఈఓ జి.నాసరరెడ్డి, డిప్యూటీ సిఈఓ



**కర్నూలు జిల్లా పరిషత్, నవంబర్ 09, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పరిషత్ పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు జూనియర్ సహాయకుల పోస్టులకు అర్హత కలిగిన సీనియార్టీ మేరకు రికార్డు, లైబ్రెరి, ల్యాబ్ సహాయకులకు బుధవారం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జడ్పీ సిఈఓ ఎం.నారస రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించి ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్ పొందిన వారిలో కోడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బి.ప్రభావతమ్మను ఓర్వకల్లు జడ్పీ హైస్కూల్‌కు, బ్రాహ్మణకొట్కూరు జడ్పీహైస్కూల్‌లో ల్యాబ్ అసిస్టెంగ్‌గా పనిచేస్తున్న టి.ఆంజినేయులును జడ్పీహైస్కూల్ (గర్ల్స్) డోన్‌కు, హరివాణం జడ్పీ హైస్కూల్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న సి.అమరేశ్వర యాదవ్‌ను జడ్పీహైస్కూల్ అహోబిలంకు, ఆళ్లగడ్డ జడ్పీ హైస్కూల్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎం.పురుషోత్తం రెడ్డిని ఆలమూరు జడ్పీ హైస్కూల్‌కు ప్రమోషన్‌పై వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ కె.సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటి గార్డు కుటుంబానికి అర్థికసాయం



మృతిచెందిన నల్లన్న భార్యకు ఆర్థికసాయం అందిస్తున్న మేయర్

**కరూ ్నలు మున్సిపాలిటి, నవంబరు 9, ప్రభాతవార్త:** గత నెల 26న సంతోష్‌నగర్ హైవే మీద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నగరపాలక సంస్థ కార్యాలయంలో సెక్యూరిటిగార్డు (ఔట్‌సోర్సింగ్) కాశపోగు నల్లన్న కుటుంబానికి ఆయన నివాసం ఉంటున్న 40 వార్డు అధికార యంత్రాంగం ఆర్థిసాయం చేసింది. స్థానిక కార్పొరేటర్ విక్రమ్ సింహారెడ్డి, 103,104,105,106 సచివాలయ సిబ్బంది కలిపి రూ.25 వేలు జమచేసి బుధవారం మేయర్ బి వై రామయ్య చేతుల మీదుగా ఆయన క్యాంపు కార్యాలయంలో కాశపోగు నల్లన్న భార్య చిట్టెమ్మకు అందజేశారు. ఇప్పటికే నగరపాలక సంస్థ సిబ్బంది లక్షరూపాయలకు పైగా నగదు జమచేసి కమిషనర్ భార్గవ్‌తేజ చేతులమీదుగా అందజేశారు. నల్లన్న కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ జాబు ఇస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో గిరి ప్రసాద్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వలసల నివారణకు చర్యలు తీసుకోవాలి - పీడీ



**గోనెగండ్ల నవంబరు 9 ప్రభాతవార్త :** గ్రామాల నుంచి వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు గాను ఉపాధి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి కోరారు.బుధవారం గోనెగండ్ల మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఉపాధి పథకం కార్యాలయాన్ని రికార్డులను ఆయన పరిశీలించారు.అనంతరం ఉపాధి సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయకూలీలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు గాను వారికి ఉపాధి పనులు కల్పించాలని సిబ్బందికి సూచించారు.గ్రామాలలో అవగాహన కల్పించి కొత్త పనులను గుర్తించాలన్నారు.ప్రభుత్వ కొలతల ప్రకారం పనులు చేస్తే రూ.250 కూలీ పడుతుందని ఆయన తెలిపారు.మండలంలో వారంకు ఐదు వేల పనిదినాలు కల్పిచాలన్నారు.జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని కోరారు.పండ్ల తోటలు పెంచుకునే వారికి ప్రభుత్వం ప్రోత్సకంగా నిధులను విడుదల చేస్తుందని తెలిపారు.గాజులదిన్నె ప్రాజెక్టు మోడల్ స్కూల్ దగ్గర బ్లాక్ ప్లాంటేషన్ కింద మొక్కలను నాటారు.మొక్కలను రక్షించుకోవడం అందరి బాధ్యత అన్నారు.అవెన్యూ ప్లాంటెషన్ కింద రోడ్డు కు ఇరువైపుల నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఏపీవో బొజ్జయ్య,ఈసీ ఉస్మాన్‌భాషా,సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల భూసేకరణ పూర్తిచేయండి - జిల్లా కలెక్టరు, జేసి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టరు, జేసి

**నంద్యాల, నవంబరు 9, ప్రభాతవార్త:** జాతీయ రహదారులు 340 ఎ, బి, సి, 167 కెకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ క్లైమ్‌లు పరిశీలించి అవార్డు పాస్ చేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టరు నారపురెడ్డిమౌర్యతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 340 సి కి సంబంధించి 224 హెక్టార్లలలో అవార్డు ఎక్స్పైరీ పూర్తి అయిన ఆత్మకూరు, పాములపాడు, జూపాడు బంగ్లా, నందికొట్కూరు మండలాల్లోని భూముల విలువలకు సంబంధించి నివేదిక ఇవ్వాలని ఆర్డీఓను అదేశించారు. 340 బి కి సంబంధించి సోమయాజులపల్లె నుంచి డోన్ వరకు 116 హెక్టారులలో రికార్డులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని అదేశించారు. 167 కె కు సంబంధించి నంద్యాల, బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు, కొత్తపల్లె మండలాలోల 220 హెక్టార్లలలో నివేదికను ఇవ్వాలని అదేశించారు. పనులు త్వరగతిన పూర్తిచేయాలన్నారు. సమావేశంలో నంద్యాల, ఆత్మకూరు ఆర్డీఓలు శ్రీనివాసులు, ఎం దాసు, జాతీయ హైవే ప్రాజెక్టు డైరెక్టరు బలరామకృష్ణయ్య, సైట్ ఇంజనీరు రాంకుమార్, నేషనల్ హైవే తహశీల్దారు గుర్రప్ప, మండల తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

**భూసేకరణ న్యాయస్థానం ప్రిసైడింగ్ న్యాయమూర్తి**
**భూసేకరణ, పునరావాసము మరియు పునః పరిష్కరణ అథారిటీ,**
**తిరుపతి రీజియన్, తిరుపతి.**
U/O 22, రూల్ 4 of C.P.C.
**సెక్షన్ 64(1) మరియు సెక్షన్ 66 R/W సెక్షన్ 92: Act 30 of 2013**
**భూసేకరణ, ఒరిజినల్ పిటిషన్ నెం. 72/2019**

ఒరిజినల్ పిటిషన్ నెం. 72/2019 నందు 3వ క్లైమెంట్ అయిన సోగరాజు భాగ్యమ్మ W/O లేట్ సోగరాజు దేవ శిఖామణి 13.01.2019 తేదిన చనిపోయినట్లు జి.పి. గారు భూసేకరణ అధికారి (రెవిన్యూ డివిజనల్ అధికారి / భూసేకరణ అధికారి, నంద్యాల) తరపున ఐ.ఏ. నెం. 85/2020 ఈ కోర్టు నందు దాఖలు చేసి, అతని వారసులను C6, C7, C9 & C10 చేర్చమని వారి వివరములను ఈ క్రింది విధముగా ఉందని తెలిపియున్నారు.

- యస్.రత్నరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 60 సంవత్సరాలు (C6)
- యస్.మత్తేవ్ జయరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 56 సంవత్సరాలు (C7)
- యస్.ప్రేమ సులోచనమ్మ D/o లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 50 సంవత్సరాలు (C9)
- యస్.ఇందిరాని D/O లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 46 సంవత్సరాలు (C10)

పైన తెలిపిన వారు H.No. 49/50A-221, శ్రీరామ్ నగర్, కల్లూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లాలో కాపురము వున్నారని తెలుపుతూ తరువాత 20,06,2022 తేదిన జి.పి. గారు భూసేకరణ అధికారి (రెవిన్యూ డివిజనల్ అధికారి / భూసేకరణ అధికారి, నంద్యాల) తరపున అమెండెడ్ రిఫరెన్స్ దాఖలు చేసిన తరువాత జడ్జి గారు పై తెలిపిన వారసులను అనగా C6, C7,C9 & C10 కు నోటీసు జారీ చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున 14.11.2022 తేదిన ఉదయం 10.30 గంటలకు ఈ న్యాయస్థానము (అథారిటీ) నందు హాజరై మీకు ఏదైనా అభ్యంతరములున్ననూ తెలుపవలసినదిగా ఆదేశించడమైనది.

పై తేదీ నందు మీరు హాజరు కాని పక్షములో మీ పరోక్షము నందు చట్ట ప్రకారము తగు నిర్ణయము తీసుకొనబడునని తెలియజేయడమైనది.

ఎ.శ్రీనివాస్, M.Sc.,
భూసేకరణ అధికారి మరియు
రెవెన్యూ డివిజన్ అధికారి,
నంద్యాల డివిజన్, నంద్యాల జిల్లా.

ఎల్. మధుసుధన్ రెడ్డి, B.Sc.,B.L.,
గవర్నమెంట్ ప్లీడరు
LA R&R అథారిటి, తిరుపతి రీజియన్ తిరుపతి.

## యువ కళాకారులకు జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలు : కలెక్టరు



కరపత్రాన్ని విడుదల చేస్తు_న్న జిల్లా కలెక్టరు

**నంద్యాల విద్య, నవంబరు 9, ప్రభాతవార్త:** జిల్లా యువజన సంక్షేమశాఖ సెట్కూరు అధ్వర్యంలో జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలు మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సెట్కూరు సిఇఓ పివి రమణ తెలిపారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధ్వర్యంలో ఈపోటీలను నిర్వహిస్తున్నారు. 15 నుంచి 29 సంవత్సరాలలోపు యువ కళాకారులు ఈ పోటీలకు అర్హులు. శాస్త్రీయ సంగీతం, (కర్నాటిక్, హిందుస్థానే) శాస్త్రీయ నృత్యం, (భరతనాట్యం కూచిపూడి, మణిపురి, కతఖ్, ఒరిస్సా) శాస్త్రీయ వాయిద్య పరికరాలు (వీణా, సితార, తబళ, మృదంగం, గీటార, హార్మోణిం, ఫ్లూట్) జానపద నృత్యాలు, జానపద గీతం వన్ అక్టుప్లే వకృత్వం, క్విజ్, పెయింటింగ్, వయోలిన్, ఫ్యాని్స డ్రస్ వంటి మొదలగువాటి గురించి పోటీలు నిర్వహిస్తారు. పోటీలు పట్టణంలోని టౌన్‌హాల్‌లో నవంబరు 18న జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో ఈపోటీలు నిర్వహిస్తారు. పోటీలలో పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈపోటీలు నియమ నిబంధనల మేరకు అనుసరిస్తారు. యువ కళాకారులందరు ఈనెల 15లోపు వెబ్‌సైట్‌లో తమపేర్లను రిజిస్ట్రర్ నమోదు చేసుకోవాలని కోరారు. వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్‌://బిఐటి.ఎల్‌వై/ఎన్ఎఎన్‌డివైఎఎల్‌ఎడివైఎఫ్2022 ద్వారా తమపేర్లను నమోదు చేసుకోవాలి. జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో అర్హులు అవుతారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో శాప్ కార్యదర్శిఎంనరసింహంవెంకటరాజు, సిఇఓ పాల్గొన్నారు.

## మోడీ హటావో..దేశ్ బచావో..!



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఆదోని, నవంబరు 9, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌కు ఏ మొహం పెట్టుకుని వస్తున్నాడని రాష్ట్ర ఓబిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, కాంగ్రెస్ కర్నూలు పార్లమెంట్ మైనార్టీ చైర్మన్ ఎంఎండి నూర్‌లు అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ 2014ఎన్నికల సందర్బంగా ఏపికి 10సం॥లు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పడం జరిగిందని అలాగే 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపికి అమరావతి రాజధాని శంకుస్థాపన మోడీ చేశాడని ఆ రోజు ఏపిలో ఉన్న ప్రజలందరు నరేంద్రమోడీపై నమ్మకంతో ఆహ్వానం ఇచ్చారు. అలాగే అమరావతి రాజధాని చేస్తామని చెప్పడం జరిగిందని నేటికీ 8సం॥లు గడిచినా ఏపికి ఇచ్చిన హామీలు హామీలుగానే ఉన్నాయన్నారు. నేడు విశాఖపట్నంకి ప్రధాని మోడీ ఏ మొహం పెట్టుకుని వస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

## వార్తా ప్రభావం

### పొలంలో ప్రమాదం జరిగిన ప్రాంతంలో

## నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు



నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు

**మిడుతూరు, నవంబర్09, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో ఎట్టకేలకు విద్యుత్ శాఖ అధికాఉల్లో కదలిక మొదలై కొన్ని ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపట్టారు. మండలంలో ఇటీవల ప్రాంతాల్లో విద్యుత్ షాక్‌కు గురై ప్రమాదాలుజరిగాయి. ఈ సమస్యపై వార్తా దినపత్రికలో పలు వార్తాలు ప్రచురితమయ్యాయి. ఇటీవల 'విద్యుత్ తీగలు మృత్యుపాశాలు' అనే శీర్షిక ప్రచురితమయ్యింది. అలాగే సీపీఎం ఆధ్వర్యంలో ఓబులేసు తమ కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. తమసీల్దార్ స్పందించి విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులు మిడుతూరు గ్రామంలోని ప్రాంతాల్లో కడ్డీలు తేలి ప్రమాదకరంగా మారిన సిమెంట్ విద్యుత్ స్తంభాలను తొలగించిఆ స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. అలాగే పొలాల్లోని పలు ప్రాంతాల్లో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు సరి చేసి కొన్ని ప్రాంతాల్లో అదనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. ఇదే విధంగా ఇతర ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై విడతలవారీగా పనులు చేసి సమస్యల పరిష్కారానికి విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు చేపడితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు.

### వండకుండానే మండుతున్న

# కూరగాయల ధరలు



**పగిడ్యాల, నవంబరు 9, ప్రభాతవార్త :** "ఏమికొనేటట్లులేదు ఏమితినేటట్లులేదు నాగులో నాగన్న, ధరలిట్లాపెరగవట్టే నాగులో నాగన్న ధరలమీద మన్నుపొయ్యా" అని సినీగేయరచయిత అన్నమాటలు అక్షరసత్యాలు. వండకుండానే మండతున్నాయి కూరగాయల ధరలు. పగిడ్యాలలో వారపు సంత ప్రతి బుధవారం నిర్వహిస్తారు. సంతలో కూరగాయల ధరలు అకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ప్రజలు ఏమి ఇలా ధరలు పెరిగిపోతూన న్నయని చర్చించుకుంటున్నారు. వంకాయ కేజి రూ. 60లు, క్యారెట్ కేజి రూ. 60లు, బీరకాయలు కేజి రూ. 60లు, పచ్చిమిర్చి కేజి రూ. 60లు, కాకరకాయ కేజి రూ. 60లు, వెల్లుల్లి కేజి రూ. 60లు, కొబ్బెర కేజి రూ. 160లు, చింతపండు కేజి రూ. 120లు, బెల్లం కేజి రూ. 50లు, వట్టిమిర్చి కేజి రూ. 320లు, బెండకాయ కేజి రూ. 40లు, ఉల్లి కేజి రూ. 20లు, చక్కెర కేజి రూ. 40లు ఇలా ధరలు విపరీతంగా మండి పోతున్నాయని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన పంటలకు ఇంత ధరలేదు. కొనడానికి వెళ్తేమాత్రం ధరలు విపరీతంగా పెరిగిపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## విద్య, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు చేపట్టిన ప్రభుత్వం

### - ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించండి

### - పేదలకు ప్రభుత్వ వైద్యం అంటే నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి

**ఆదోనిటౌన్, నవంబర్09, ప్రభాతవార్త ;** విద్య, ఆరోగ్య రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు చేపట్టిందని ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆదోని ఏరియా ఆస్పత్రిలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ వై.సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, ఆరోగ్యం మీద అధిక ప్రాధాన్యత కలిగిందన్నారు. ముఖ్యంగా ఆదోని ఏరియా ఆస్పత్రిలో ఆస్పత్రి అభివృద్ధికి



మాట్లాడుతున్న హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ చైర్మన్, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి వైద్య పరికరాలు, శానిటేషన్, విద్యుత్, హాస్పిటల్‌కు సంబంధించిన ప్రతి విషయాన్ని కమిటీ చర్చించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రి అంటే నమ్మకం కలిగేలా వైద్యాధికారులు విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెలా హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ నిర్వహించిన నివేదికలను ఎంతవరకు పనులు జరిగాయి, ఇంకా పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయి అనే వాటిపై స్పష్టత కలిగి, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో సదరం సర్టిఫికెట్‌కు సంబంధించిన అంశాలు ఎక్కువగా వస్తున్నాయని, ఇప్పటి నుంచి ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో సదరమ్ క్యాంపు సంబంధించిన టెక్నీషియన్ స్పందన కార్యక్రమంలో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ లింగన్న, మున్సిపల్ చైర్మన్ శాంత, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## అవ్వ మీ ఆశీర్వాదాలు కావాలంటు.. కాళ్ళకు మొక్కిన ఎమ్మెల్యే



ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే

**నందికొట్కూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:** అవ్వ ప్రజలకు సేవ చేసేందుకు మీ ఆశీర్వాదం కావాలంటు శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ కొణిదేలలో ఓ వృద్దురాలి కాళ్ళకు ఒంగి నమస్కారం పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొణిదేలలో జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇప్పటి వరకు ఎంత వచ్చింది ఇంకా రెండేళ్ళలో కూడ ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను దాదాపు 90 శాతం పూర్తి అయ్యాయని, ఆయనకు మీ ఆండదండలు ఎల్లప్పుడు ఉండాలని కోరారు. కాలనీలలో నెలకొన్న కొన్ని సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తేగా వెంటనే సంభంధిత అధికారులకు పరిష్కారించాలని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం మెను ప్రకారం నాణ్యతమైన ఆహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంగర నవీన, ఉప సర్పంచ్ బాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఊశేనయ్య, రాష్ట్ర గృహా నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి, తహాసిల్దార్ రాజశేఖర్‌బాబు, ఈఓఆర్డీ శోభారాణి, ఈఓఆర్డీ సుబ్రమణ్యంశర్మ, ఆలయ చైర్మన్ కిరణ్‌కుమార్, వైకాపా నాయకులు కడుమూరు గోవర్ధనరెడ్డి, పాములపాడు రమణారెడ్డి, బిజినవేముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూలేందుకు సిద్దంగా వున్న ఆంజనేయస్వామి దేవాలయ ధ్వజస్థంభం

### పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు



ఆజనేయస్వామి దేవాయ ధ్వజస్థంభం పుచ్చు పట్టిన ద ృశ్యం

**జూపాడుబంగ్లా ,నవంబర్ 9ప్రభాతవార్త :** ఆగమ సంప్రదాయం ప్రకారం దేవుడు ఐదు రూపాల్లో ఐదు చోట్ల ఉంటాడని పురాణాలు చెబుతున్నాయి. అందులో భాగంగానే దైవశక్తి మూలవిరాట్‌లో, ఉత్సవ మూర్తుల్లో, పాదుకల్లో, అర్చకునిలో, అలాగే ధ్వజస్థంభంలో ఉంటుందట. కనుక ఆలయాన్ని నిర్మించేటపుడు తప్పనిసరిగా ధ్వజస్థంభాన్ని ఏర్పాటు చేస్తారు. అలాగే దూరం నుంచి వచ్చే భక్తులకు ఆలయం ఎక్కడ ఉందో తెలిసేందుకు కూడా ధ్వజస్థంభం ఉపయోగపడుతుంది. అంతే కాకుండా భక్తులు ఆలయానికి చేరే సరికి ఆలయ ద్వారాలు మూసివేసినా లేదా ఆలయం మూసి వున్న రోజు వచ్చినా భక్తులు బాధపడకుండా ఉండేందు కు ధ్వజస్తంభాన్ని బయట ఏర్పాటు చేస్తారు. ధ్వజ స్థంభంలో కూడా దేవుడు కొలువై వుంటాడు. కాబట్టి గుడి మూసి ఉన్నా ధ్వజస్తంభాన్ని మొక్కుకోవచ్చు. ధ్వజస్తంభాన్ని దర్శిం చుకున్నా. దేవుడిని దర్శించుకున్న ఫలితం వస్తుందని పెద్దలు చెబుతుంటారు. వీటన్నిటిని ద ృష్టిలో ఉంచుకోనే..పెద్దలు మూల విరాట్ ద ృష్టి కోణానికి ఎదురుగా దేవాలయాల్లో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ధ్వజ స్థంబానికి జీవ ధ్వజం అని మరో పేరుంది. అందుకే గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ ధ్వజస్థంభాన్ని మొక్కుకుంటారు. ఇంతటి ప్రాముఖ్యత వున్న ధ్వజస్థభం పుచ్చపట్టి, పుక్కిపోయి, కూలేందుకు సిద్దంగా వున్న దేవాదాయశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. జూపాడు బంగ్లా మండలంలోని జమ్ములమ్మ దేవాలయం సమీపంలో ఈశ్వర, చెన్నకేశ, ఆంజనేయ స్వామి దేవాలయాలు ఉన్నాయి. ఈ దేవాలయాలకు 43 ఎకరాల మాన్యం భూమి వుంది. ప్రతి యేటా మాన్యం భూములకు కౌలు భారీగానే వస్తుంది. దేవాలయాలకు మాన్యం భూములు వున్నప్పటికి వాటిని అభివ ృద్ది చేసేనాధుడే కరువైయారు. ఆంజనేయస్వామి ఎదురుగా ప్రతిష్టించిన ధ్వజస్థభం పుచ్చుపట్టి కూలేందుకు సిద్ధంగా వున్నా దేవాదాయశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు విమర్శిస్తున్నారు. ఆలయ ధ్వజస్థంభం కూలితే గ్రామానికి అరిష్టమని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆంజనేయ స్వామి దేవాలయం నూతన ధ్వజస్థంభాన్ని ప్రతిష్టంచాలని భక్తులు కోరుతున్నారు.

### పరిశ్రమల్లో భద్రత ఏర్పాట్లపై

## ప్రత్యేక దృష్టి సారించండి

### పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు ఏర్పడినప్పుడు సిబ్బందికి అప్రమత్తతపై అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టర్



**కర్నూలు, నవంబర్, 09, ప్రభాతవార్త :** పరిశ్రమల్లో భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులు మరియు పరిశ్రమల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రమాద నివారణలో భాగంగా తీసుకోవాల్సిన అత్యవసర భద్రత చర్యలపై సంబంధిత అధికారులు మరియు పరిశ్రమల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ స్పెషల్ సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా జిల్లా స్థాయి అధికారాలు పరిశ్రమలను తనిఖీ నిర్వహించి పర్యావరణం, భద్రత, అగ్ని ప్రమాదాల నివారణకు గాను తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో తనిఖీ నిర్వహించి ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. పరిశ్రమల యాజమాన్యాలకు ప్రోటోకాల్స్ ప్రకారం తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై తగు సూచనలు సూచించాలన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని సరైన విధంగా ప్రణాళిక రూపొందించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుకోని ప్రమాదాలు జరిగే సమయంలో తీసుకుంటున్న అత్యవసరత జాగ్రత్తలపై పరిశ్రమల యాజమాన్యాలు కలెక్టర్ గారికి వివరించారు. అలాగే విషవాయువులు వెలువడినప్పుడు తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా విండ్రోజ్ సాంకేతికతను ఉపయోగించి వాయు కాలుష్య నియంత్రణను అరికట్టాలన్నారు. అదేవిధంగా పరిశ్రమల చుట్టుపక్కల ఎటువంటి పాఠశాలలు గాని, నివాస స్థలాలు గాని ఉండకూడదన్నారు. ఆ విధంగా ఉన్న పరిశ్రమలపై నివేదిక తయారు చేయాలని పరిశ్రమల శాఖ జిఎంని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న పరిశ్రమల శాఖ జిఎం సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ. నారాయణ రెడ్డి, పరిశ్రమల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాల తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్



రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్

**పత్తికొండ, నవంబరు 9, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను డిప్యూటీ కలెక్టర్ రమాకాంత్‌రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మద్యాహ్న భోజనాన్ని, పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. అలాగే నాడు-నేడు కింద జరిగిన మైనర్, మేజర్ పనులు, ఆర్ఓ ప్లాంట్ తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా సచివాలయం-1ని తనిఖీ చేసి మూవ్‌మెంట్ రిజిస్టర్, బెనిఫిషర్ రిజిస్టర్, వర్కింగ్, నాన్ వర్కింగ్ రిజిస్టర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగన్న కాలనీలలో పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. నాడు-నేడు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈయన వెంట ఆర్డీఓ మోహన్‌దాస్, తహశీల్దార్ విష్ణుప్రసాద్, గ్రామ సచివాలయ కార్యదర్శి పులిరాజు తదితరులున్నారు.

## చట్టాలపై అవగాహన ఉంటే రాజీగా సమస్యలు పరిష్కారించుకోవచ్చు - జడ్జీ



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జీ

**నందికొట్కూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:** ఎవరికైన చట్టాలపై అవగాహన ఉం టే తమ సమస్యలు మరి యు కేసులు రాజీగా పరిష్కారించుకునేందుకు అవ కాశం ఉంటుందని జూని యర్ సివిల్ జడ్జీ తిరుమల రావు అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణంలో జాతీయ న్యాయసేవల దినోత్సవం సంధర్బంగా కక్షదారులకు, ప్రజలకు లోక్‌దాలత్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా జడ్జీ తిరుమలరావు మాట్లాడుతు కక్షిదారులు ఏళ్ళ తరబడి చిన్న చిన్న సమస్యల కోసం కోర్టుల చుట్టు తిరుగు తుంటారని కాని అది రాజీమార్గం ద్వారా పరిష్కరించుకుంటే ఇరువురు నష్ట పోరన్నారు. ఎక్కడైన మనం ఒక వస్తువు కొని నష్టపోతే, గ్రామంలో ప్రజల కు ఇబ్బంది కరంగా సమస్యలు ఉంటే దానిని కన్సూమర్‌కోర్టులో వేసుకుంటే సంభంధిత అధికారులతో చర్చించడం జరుగుతుందన్నారు. చీటీలు వేదయం నేరమని అలాంటి వాటి జోలికి వెళ్ళడం మంచిదికాదన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు వి.శరభయ్య, యం.వెంకటరమణ, కె.చిన్నస్వామిరెడ్డి, రాజశేఖర్‌రావు, పారా లీగల్ వాలంటరీస్ చిన్నరాజు, సామాజిక సేవా వర్కర్ శోభారాణి తదితరలు పాల్గొన్నారు.

## పథకాలు అందరికీ అందేలా చర్యలు

### - కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు, నవంబర్ 9, (ప్రభాతవార్త) :** ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని గుడిపాడు గ్రామంలో 83వ రోజున ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి పథకాలు అందలేదని తన దృష్టికి తెస్తే వెంటనే అక్కడికే అధికారులను పంపించి పథకాలు మంజూరు చేస్తానని హామీఇచ్చారు. గ్రామాలల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కరించేందుకు గడప గడప కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయన్నారు. గడప గడపకు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో సత్కిరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమకుమార్, జడ్పీటీసీ మౌలాలి, వైకాపా నాయకులు క్రిష్ణారెడ్డి, రంగారెడ్డి, వెంకట్రామిరెడ్డి, దుబాయిశ్రీను, ఎల్లప్ప, లక్ష్మన్న, ఏసేపు, ఓంనాథ్ మండలంలోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉరివేసుకోని యువకుడు మృతి



భార్గవ్ (ఫైల్‌ఫోటో)

**ఎమ్మిగనూరు నవంబర్. 09 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని తేరుబజార్ చేపల మార్కెట్ సమీపంలో నాగభూషణం మూడవ కూమారుడు ఉరివేసుకోని అనుమానస్పందముతో యువకుడు భార్గవ్ (18) మృతి చెందిన సంఘటన బుదువారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకొన్న పట్టణ పోలిసులు వెంటనే సంఘటన స్థలనికి చేరుకోని ఉరివేసుకొన్న భార్గవ్ మృతదేహని పరిశీలించారు. పోలిసులు వివరాలు మేరకు నాగభూషణం కూమారుడు భార్గవ్ ఉదయం కిరాణం షాపులో పనులు చేసుకోని ఇంటిపైనికి వెళ్లి ఎవరు లేని సమయంలో ఉరివేసుకోన్నడని తండ్రి చెప్పిన వివరాలు మేరకు కేసునమోదు చేసుకోన్నామని తెలిపారు. వెంటేనే మృతిచెందిన భార్గవ్‌ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టనికి తరలించి కేసునమోదు చేసుకోన్నారు.

## మా ఊరి ఇసుక తీసుకెళితే ..

# పంచాయతీకి చలానా కట్టాల్సిందే

### -తీర్మానం చేసిన పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్

### -ఉచిత ఇసుక హామీకి మంగళం

### -ఇబ్బందులు పడుతున్న గృహ నిర్మాణ లబ్దిదారులు

### -జగనన్న కాలనీ గృహాలు ఎప్పటికి పూర్తయ్యేనో



ఇసుకను తీసుకెళుతున్న ట్రాక్టర్

**మంత్రాలయం, నవంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు అనే పథకం అమలు చేస్తున్నాడు. ఇందులో భాగంగా ప్రతిగ్రామంలో ప్రభుత్వ స్థలాలు, లేనిపక్షంలో ప్రవేట్ స్థలాలను కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇళ్ళను నిర్మిస్తోంది. అవసరమైన వారికి సిమెంట్, ఇసుక, స్టీలు ఉచితంగా మంజూరు చేస్తోంది. అయితే మంత్రాలయం మండలంలో ప్రభుత్వం అందించే ఉచిత ఇసుకకు అధికారులు మంగళం పాడారు. గతంలో లబ్దిదారులకు ఉచితంగానే ఇసుకను అందించిన అధికారులు ప్రస్తుతం లబ్దిదారులు నగదు చెల్లించి ఇసుకను తెచ్చుకుంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్న కాలనీ గృహ నిర్మాణాలు ప్రారంభం కాగా ఇసుక కొరత కారణంగా ఇళ్ళ నిర్మానాలు నత్తనడకన సాగుతున్నట్లు తెలిసింది. లబ్దిదారులకు ఇసుక కావాలంటే సూగూరు వంకనుండి అధికారులు పర్మిషన్ లెటర్ ఇస్తే కేవలం ట్రాక్టర్ బాడుగ చెల్లించి ఇసుకను తెచ్చుకునేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఎందుకంటే గ్రామ కార్యదర్శి, సర్పంచ్ కలిసి ఓ నూతన తీర్మానంచేసినట్లు తెలిసింది. సూగూరు గ్రామంలో ఉన్న వంకలో ఎవరైనా ఇసుకను తీసుకెళ్ళాలంటే తప్పకుండా గ్రామ పంచాయతీకి చలానా కట్టాలి్సందే అంటూ వీరు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ప్రతి ఇసుక ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.500 పంచాయతీకి కట్టాలి్సందే అని తీర్మానం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపా

రు. ఈ నూతన తీర్మానంలో భాగంగా ఒక్కొక్క ట్రాక్టర్ ట్రిప్పు ఇసుకకు రూ.500 నుండి రూ.650 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలువినిపిస్తున్నాయి. హౌసింగ్ అధికారులు లబ్దిదారులకు ఇసుకను తెచ్చుకోవడానికి పర్మిషన్ లెటర్ ఇస్తే మధ్యలో అక్రమంగా నగదు వసూలు చేయడానికి వీరెవరు అంటూ ఆయా గ్రామాల లబ్దిదారులు ప్రశ్నిస్తున్నారు. ఓ అధికారి పర్మిషన్ లెటర్ ఇచ్చిన తరువాత మిగతా అధికారులెవరూ నగదు వసూలు చేయడానికి ఎటువంటి అధికారాలు ఉండవని నిబంధనలు ఉన్నాయి. అయితే సూగూరు అధికారులు మాత్రం ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి తమ సొంత నిబంధనలు అమలు చేస్తున్నారు. అక్రమంగా వసూలు చేస్తున్న నగదుకు అధికారులు ఎటువంటి రషీదులు ఇవ్వడం లేదని ట్రాక్టర్ల యజమానులు తెలిపారు. అయితే ఈ నూతన తీర్మానంతో జగనన్న కాలనీలలో గృహాలు నిర్మించుకునే లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇటువంటి తీర్మానాలుచేస్తే మేము గృహాలు ఎప్పుడు నిర్మించుకోవాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ నూతన తీర్మానంతో ప్రభుత్వం అందించే ఉచిత ఇసుక హామీకి అధికారులు మంగళం పాడినట్లయింది. ఇటువంటి తీర్మానం చేయమని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించారా లేక గ్రామస్థాయి అధికారులే సొంతంగా ఈ తీర్మానం చేశారా అనే విషయం తేలాలి్స ఉంది. ఏదిఏమైనా అధికారుల ఈ నూతన తీర్మానంతో గృహ నిర్మాణ లబ్దిదారులు గృహాలు నిరి ్మంచుకోవడానికి ముందుకు రావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గృహ నిర్మాణ దారులకు ఉచితంగా ఇసుకను అందించి ప్రభుత్వం ఆశయం నెరవేరేలా చూడాలని లబ్దిదారులు కోరుతున్నారు.